జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి గురువారం 17 జూలై 2025 సంపుటి : 15 సంచిక : 263 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


# బనకచర్లతో ఎగువ రాష్ట్రాలకు ఎలాంటి నష్టం ఉండదు



- దిల్లీలో సమావేశమైన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు
- గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు అనుసంధానం సింగిల్ పాయింట్ అజెండాను ప్రతిపాదించిన ఏపీ..
- సముద్రంలో వృథాగా కలిసే జలాలనే వినియోగిస్తామని వివరించింది
- ఈ సందర్భంగా గోదావరిలో వందేళ్ల సరాసరి ప్రవాహాల గణాంకాలను పేర్కొంది
- ఏటా 3వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయని తెలిపింది
- బనకచర్ల ద్వారా గరిష్ఠంగా 200 టీఎంసీలే తరలిస్తామని వివరించింది.

**దిల్లీ:**

తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న జల అంశాలపై చర్చించేందుకు ఏపీ, తెలంగాణ సీఎంలు భేటీ అయ్యారు. దిల్లీలోని శ్రమశక్తి భవన్‌లో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ ఆధ్వర్యంలో ఏపీ సీఎం చంద్రబాబు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. భేటీ ప్రారంభంలో సీఆర్ పాటిల్‌తో పాటు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి పరస్పరం కరచాలనం చేసుకున్నారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు అనుసంధానం సింగిల్ పాయింట్ అజెండాను ఏపీ.. 13 అంశాలను తెలంగాణ ప్రతిపాదించాయి. ఇరు రాష్ట్రాల ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం అజెండాలో చేర్చింది. ఈ భేటీకి ఏపీ, తెలంగాణ జలవనరుల శాఖ మంత్రులు నిమ్మల రామానాయుడు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఇరు రాష్ట్రాల సీఎస్‌లు, జలవనరుల శాఖ కార్యదర్శులు, ఇంజినీర్లు హాజరయ్యారు. సమావేశానికి ముందు ఆయా రాష్ట్రాల అధికారులతో ఇరువురు సీఎంలు సమావేశమయ్యారు. భేటీలో లేవనెత్తాల్సిన అంశాలు, సాంకేతికంగా ఇవ్వాల్సిన సమాధానాలపై చర్చించారు. సీఎంలు తమ అధికారిక నివాసాల్లో సుమారు - మిగతా3లో



## ఈ నెల 21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

- ఎనిమిది బిల్లులను ప్రవేశపెట్టనున్న కేంద్రం..!
- మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనకు సంబంధించిన బిల్లు సైతం
- మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను పొడిగించాలని ప్రభుత్వం పరిశీలిస్తోంది
- ప్రస్తుతం ఈ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను తొలగించే ఉద్దేశం కేంద్రానికి లేదని తెలుస్తోంది

# ఏడాదిలో 10లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించాం

- "ప్రస్తుతం కాలంలో సాంకేతికత అనేది గేమ్ ఛేంజర్
- ఈ సాంకేతిక యుగంలో ప్రభుత్వాల వద్ద ప్రజల డేటా ఉంటుంది
- రాష్ట్రంలో ఆగస్టు 15 నుంచి వాట్సప్‌లో మరిన్ని పౌర సేవలు అందుబాటులో వస్తాయి
- కుప్పం నుంచి డిజిటల్ హెల్త్ కార్డుల కార్యక్రమం చేపడతాం.




**దిల్లీ**

ఏపీలో తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏడాదిలో 10లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించామని సీఎం చంద్రబాబు తెలిపారు. వచ్చే ఏడాది 13 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. 'స్వర్ణాంధ్రప్రదేశ్-2047'పై టాటా సంస్థల ఛైర్మన్ చంద్రశేఖరన్ నేతృత్వంలో ఏర్పాటైన టాస్క్‌ఫోర్స్ తమ నివేదికను సీఎంకు దిల్లీలో అందజేసింది. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక, పారిశ్రామికాభివృద్ధికి నివేదికలో టాస్క్‌ఫోర్స్ పలు సూచనలు చేసింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. "ప్రస్తుతం కాలంలో సాంకేతికత అనేది గేమ్ ఛేంజర్. ఈ సాంకేతిక యుగంలో ప్రభుత్వాల వద్ద ప్రజల డేటా ఉంటుంది. రాష్ట్రంలో ఆగస్టు 15 నుంచి వాట్సప్‌లో మరిన్ని పౌర సేవలు అందుబాటులో వస్తాయి. కుప్పం నుంచి డిజిటల్ హెల్త్ కార్డుల కార్యక్రమం చేపడతాం. ఏపీలో - మిగతా3లో



### వైసీపీ నేతల నిందల్ని మోస్తూ
## సేవాతత్వంతో ముందుకు

- మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి
- మెట్ట ప్రాంతమైన ఆత్మకూరుకు తాగు, సాగునీరు అందించేందుకు రూ.1800 కోట్లతో హైలెవల్ కెనాల్ తెచ్చామని
- గత ప్రభుత్వం పనులు నిలిపేయగా, ఇప్పుడు మళ్లీ పనులు ప్రారంభించాం
- హై లెవల్ కెనాల్‌తో లక్ష కుటుంబాలకు సాగునీరు, తాగునీరు అందించవచ్చని మంత్రి వెల్లడి



## బెంగాలీల పట్ల బీజేపీ వైఖరికి సిగ్గుపడుతున్నా

- పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ
- బెంగాలీ మాట్లాడే వారందరినీ బంగ్లాదేశీ రోహింగ్యాలు అని బీజేపీ పిలుస్తున్నది
- రోహింగ్యాలు మయన్మార్‌లో నివసిస్తారు
- పశ్చిమ బెంగాల్ పౌరులందరికీ సరైన గుర్తింపు కార్డులు, గుర్తింపు ఉన్నాయి



### గల్వాన్ ఘర్షణల తర్వాత తొలిసారి..
## చైనా పర్యటనకు మోదీ..!

భారత్-చైనా మధ్య స్తంభించిన దౌత్య సంబంధాలను పునరుద్ధరించేందుకు ప్రయత్నాలు
వచ్చే నెలలో జరిగే ఎస్‌సీఓ సదస్సుకు ప్రధాని హాజరుకానున్నట్లు సమాచారం.
ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనాలు

### కృష్ణ,గోదావరి నదీ జలాలపై తెలుగు రాష్ట్రాల
# ముఖ్యమంత్రులు చర్చలు సఫలం

- కెఆర్‌ఎంబి అమరావతిలో, జిఆర్‌ఎంబి హైదరాబాదులో
- రిజర్వాయర్ల అవుట్ ఫ్లోల కు టెలీ మీటర్లు
- పోలవరం- బనకచర్ల ప్రాజెక్ట్ సాంకేతిక అంశాలు, సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక కమిటీ
- ఢిల్లీ లో కేంద్ర మంత్రి తో సమావేశం వివరాలు వెల్లడించిన మంత్రి నిమ్మల రామానాయుడు

**దిల్లీ**

కృష్ణా, గోదావరి నదీ జలాలకు సంబంధించి కేంద్ర జల శక్తి మంత్రి సి ఆర్ పాటిల్ ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలో జరిగిన ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ఫలప్రదమైనట్లు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. కేంద్ర జలశక్తి మంత్రి సి ఆర్ పాటిల్, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇరు రాష్ట్రాల జలవనరుల శాఖామంత్రులు, సి డబ్ల్యూ సి అధికారులు, ఇంజనీర్లు, అలాగే ఇరు రాష్ట్రాల ఇరిగేషన్ అధికారులు పాల్గొన్న ఈ సమావేశం స్నేహపూరిత, సుహృద్భావ వాతావరణంలో జరిగిందని మంత్రి రామానాయుడు చెప్పారు. ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ సమావేశంలో మూడు ముఖ్యాంశాలపై - మిగతా3లో



# కరేడు రైతులను తరిమేయాలని చూస్తున్నారు



- వాళ్ల కోసం సేకరించిన భూములు వాళ్లకే ఇవ్వడం లేదు
- రైతులను ఒత్తిడి తెచ్చి వెళ్లగొట్టాలని చూస్తున్నారు.
- చంద్రబాబుకు పరిశ్రమలను ఏర్పాటు చేయాలనే ఉద్దేశమే లేదు
- వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్

**తాడేపల్లి**

చంద్రబాబు ప్రభుత్వం కుట్రతో కరేడు రైతులను తరిమేయాలని చూస్తున్నారని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ఆరోపించారు. వాళ్ల కోసం సేకరించిన భూములు వాళ్లకే ఇవ్వడం లేదు.. రైతులను ఒత్తిడి తెచ్చి వెళ్లగొట్టాలని చూస్తున్నారని తెలిపారు. ఇండోసోల్‌కు పొగ పెట్టి పొమ్మంటోంది అంటూ కూటమి సర్కార్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుకు పరిశ్రమలను ఏర్పాటు చేయాలనే ఉద్దేశమే లేదని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. 'కరేడు చాలా విచిత్రమైన విషయం. రైతులపై ఒత్తిడి తెచ్చి వెళ్లగొట్టాలని చూస్తున్నారు. గతంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రామాయుపట్నం పోర్టుకు సంబంధించి ఎవరికీ ఎలాంటి ఇబ్బంది లేకుండా భూసేకరణ చేసి నిర్వాసితులకు న్యాయం చేశాం. పోర్టుకు ఆనుకుని ఇండోసోల్ కంపెనీ - మిగతా3లో

# రాష్ట్ర ముఖ్యమంత్రివర్యుల ఆలోచన నుండి పుట్టిన పి-4 కార్యక్రమం దీర్ఘకాలిక ఫలితాలు ఇవ్వబోతోంది

జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**రాయచోటి ప్రజా జ్యోతి జూలై 16** రాష్ట్ర ముఖ్యమంత్రివర్యుల ఆలోచన నుండి పుట్టిన పి-4 కార్యక్రమం దీర్ఘకాలిక ఫలితాలు ఇవ్వబోతోందని, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు.బుధవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి... జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ మదనపల్లి మరియు రాజంపేట సబ్ కలెక్టర్లు మేఘా స్వరూప్, నైడియా దేవి, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, సిపిఓ వెంకట్,డిపిఓ రాధమ్మ, నియోజకవర్గ ప్రత్యేక అధికారుల తో విజన్ - 2047 లో భాగంగా పి-4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్) తదితర అంశాలపై, సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా రాష్ట్ర సమగ్ర టీం సభ్యురాలు రంజు కుమారి ఓరియంటేషన్ కార్యక్రమం లో పాపులేషన్ మేనేజ్మెంట్ మరియు పర్ఫామెన్స్ ఇండికేటర్స్ సంబంధించి జిల్లా కలెక్టర్ మరియు అధికారులకు వివరించడం జరిగింది.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... స్వర్ణాంధ్ర 2047 లో భాగంగా గౌరవ ముఖ్యమంత్రి గారు 2029 నాటికి పేదరికం లేని రాష్ట్రాన్ని సాధించడమే లక్ష్యంగా పి-4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్) కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు. అన్నమయ్య జిల్లా జిడిపిలో 23వ స్థానంలో ఉన్న ప్రాంతమని పి-4 ప్రోగ్రాం ఈ జిల్లాకు చాలా ఉపయోగకరమని పేర్కొన్నారు. బంగారు కుటుంబాల జాబితాను గ్రామసభల నిర్వహణకు కార్యచరణ ప్రణాళిక తయారు చేసుకొని గ్రామసభలు నిర్వహించాలని,బంగారు కుటుంబం అవసరాలను అంచనా వేయడానికి సర్వేలు చేపట్టాలని,గ్రామసభ ధ్రువీకరణ అవసరాల అంచనా సర్వే చేపట్టాలని, పి-4 పోర్టల్ నందు చేపట్టిన మార్పులు,స్వర్ణ ఆంధ్ర లో రాష్ట్ర జనరల్ బాడీ, జిల్లా చాప్టర్, నియోజకవర్గ చాప్టర్ కూర్పు తదితర విషయాలను అధికారులకు తెలియజేశారు. స్వర్ణాంధ్ర విజన్ మానిటింగ్ డాష్ బోర్డు గ్రామ స్థాయిలో తయారు చేయడం జరుగుతుందిని, మండల, మున్సిపాలిటీ పరిధిలో పరిశీలించడం జరుగుతుందని, నియోజకవర్గం లో ఎమ్మెల్యే చైర్మన్ గా మరియు ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ అధికారులుగా ఉంటారని, జిల్లా స్థాయిలో ఇంచార్జ్ మంత్రి చైర్మన్ గా, పార్లమెంటు సభ్యులు వైస్ చైర్మన్ గా మరియు జిల్లా కలెక్టర్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ ఉంటారని,రాష్ట్ర లైన్ డిపార్ట్మెంట్ లలో లైన్ విభాగాలు జిల్లా రాష్ట్ర శాఖ నిర్దిష్ట డేటాను సమన్వయం మరియు సమీక్ష కోసం తుది నిర్ణయం తీసుకుంటాయి. రాష్ట్ర విభాగాల డేటాను ప్రధాన కార్యదర్శి పరిరక్షించడం జరుగుతుందని, గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి డాష్ బోర్డు ద్వారా డిపార్ట్మెంట్ వారిగా కేపీఎల్ పరిరక్షించడం జరుగుతుందని అన్నారు.ఈ



సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, మదనపల్లి, రాజంపేట సబ్ కలెక్టర్ లు మేఘ స్వరూప్, నైడియా దేవి,ఆర్టీవో ఏ శ్రీనివాస్, సిపిఓ,డిపిఓ రాధమ్మ,వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, యూనిట్ల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వాతావరణ బీమా గడువు పెంచాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్

**రాయచోటి ప్రజా జ్యోతి జూలై 16** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా రైతు సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి ఈరోజు కలెక్టర్ ఆఫీసు దగ్గర అగ్రికల్చర్ జెడి గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ వినతి పత్రంలో కనపరిచినటువంటి డిమాండ్లు బ్యాంకుల దగ్గర క్రాప్ లోన్లు తీసుకున్నటువంటి రైతు రుణాలను రెన్యువల్ చేసుకోలేని పరిస్థితుల్లో కొన్ని లోన్లు పెండింగ్లో ఉన్న దానివలన వాతావరణ బీమా జూలై 15 కు అయిపోయిందని ప్రభుత్వాలు తెలియజేయడం జరిగింది అయితే మేము రైతు సంఘం గా ఆగస్టు 15 తేదీకి గడువు ఇయ్యాలని రాష్ట్ర ప్రభుత్వాలను కోరుచున్నాము రైతులకు వచ్చినటువంటి కష్టాలు మరెవరికి రాకూడదు అన్నమయ్య జిల్లాలో కరువు ఒక వైపున అకాల వర్షాలతో మరి వైపున పెట్టిన పంట చేతికి రాక వచ్చిన పంట గిట్టుబాటు ధర లేక రైతు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఈ జిల్లాకు వెంటాడుతుందని మేము రైతు సంఘం గా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఒకటే డిమాండ్ చేస్తున్నాం బ్యాంకులలో రెన్యువల్స్ చేస్తామా అంటే కనీసం రైతులు వడ్డీ కట్టే పరిస్థితి కూడా లేని దురిస్థితిలో ఇబ్బంది పడుతున్నారు అందుకుగాను ఈ గడువు కోరుతున్నాము కూటమి ప్రభుత్వం రైతుల పైన దయాదైచనాలు ఉంచి రైతుకు ఖరీఫ్ సీజన్కు సంబంధించిన బడిన పెట్టుబడులు సహాయం




కింద అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ 20000 రూపాయలు ఈ నెల లోపల రైతుల ఖాతాలకు జమచేసి రైతులకు విత్తనములు కానీ ఎరువులు మందులు 90%తో సబ్సిడీ మంజూరు చేసి రైతులను కాపాడే బాధ్యత కూటమిపైన ఉందని మేము తెలియజేస్తూ బ్యాంకులు దగ్గర తీసుకున్న లోన్లు కూడా మాఫీ చేసి రైతులకు మరి రుణాలు మంజూరు చేస్తే బాగుంటుందని మేము కూటమి ప్రభుత్వానికి మరి మరి విజ్ఞప్తి చేస్తున్నాం ఈ కార్యక్రమంలో రామాపురం మండలం అధ్యక్షులు నవీన్ కుమార్ రెడ్డి ప్రధాన కార్యదర్శి షబ్బీర్ ఉపాధ్యక్షుడు సయ్యద్ ఆఫీసర్ పాల్గొనడం జరిగింది

# నిమిష ప్రియ కేసులో ఎన్నెన్నో మలుపులు

**న్యూఢిల్లీ :** సినిమాలలో ఏవైనా నేరాలకు పాల్పడిన వారికి ఉరి శిక్షలు విధిస్తుంటారు.. ఒకవేళ చేయని నేరానికి కథానాయకుడు లేదా కథా నాయక పాల్పడితే చివరి క్షణం వరకు కథను నెట్టుకొస్తుంటారు. వారికి ఉరిశిక్ష అమలు చేసే క్రమంలో అప్పటికప్పుడు కీలక నిర్ణయం వెలువడుతుంది. చివరికి ఉరి శిక్ష రద్దు అవుతుంది..యెమెన్ దేశంలో ఉరిశిక్ష కరారైన నిమిషప్రియ విషయంలో కూడా ఇలాంటిదే ఏదైనా అద్భుతం జరుగుతుందని అందరూ అనుకున్నారు. కానీ అలాంటిదేమీ చోటు చేసుకోలేదుకేరళ రాష్ట్రానికి చెందిన నిమిషప్రియ ఇక్కడ నర్సింగ్ కోర్స్ చదువుకుంది. ఆ తర్వాత ఉన్నత ఉద్యోగం నిమిత్తం యెమెన్ దేశానికి వెళ్లిపోయింది. అక్కడ ఓ ఆసుపత్రిలో పనిచేస్తోంది. అంతా బాగుంటుందనుకుంటున్న తరుణంలో ఒక్కసారిగా ఆమె ఓ వ్యక్తి మరణానికి కారణం కావలసి వచ్చింది. ఆమె కావాలని చేసిందా? పొరపాటున జరిగిందా? అనే విషయాలను పక్కన పెడితే అక్కడ పోలీసులు ఆమెను అరెస్ట్ చేశారు. న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచారు. ఆమె ఆ నేరం చేసిందని పోలీసులు నిరూపించడంలో విజయవంతమయ్యారు. న్యాయ స్థానానికి కూడా కావలసింది సాక్ష్యాలు మాత్రమే కాబట్టి ఆమె ఒక వ్యక్తి మరణానికి కారణమైందని భావిస్తూ.. అక్కడి చట్టాల ప్రకారం మరణ దండన విధించింది.. దీంతో నిమిష ప్రియ రోజులు లెక్క పెట్టాల్సి వచ్చింది.నిమిష ప్రియను కాపాడేందుకు అనేక వ్యవస్థలు పనిచేయడం మొదలుపెట్టాయి. కేంద్ర ప్రభుత్వం



యెమెన్ ప్రభుత్వ పెద్దలతో సంప్రదింపులు జరిపింది. అయినప్పటికీ అవి విజయవంతం కాలేదు. నిమిష ప్రియాను కాపాడేందుకు ఒక యాక్షన్ కౌన్సిల్ కూడా ఏర్పాటు అయింది. దానికి శామ్యూల్ జెరోన్ నాయకత్వం వహిస్తున్నాడు.. అతడు కూడా అనేక దఫాలుగా యెమెన్ ప్రభుత్వంతో చర్చలు జరిపాడు.. చనిపోయిన వ్యక్తి కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడాడు. జరిగిన ఘటన బాధాకరమని.. తనవంతుగా పరిహారం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని.. క్షమాభిక్ష ప్రసాదిస్తే మిలియన్ డాలర్ల పరిహారాన్ని ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామంటూ అతడు తన సంసిద్ధతను వ్యక్తం చేశాడు. అయితే శామ్యూల్ చేసిన ప్రతిపాదనను చనిపోయిన వ్యక్తి కుటుంబ సభ్యులు ఆమోదించారా? లేదా? అనేది తెలియ రాలేదు.. దీంతో నిమిషప్రియకు ఉరి తప్పదు అనే వార్తలు రావడం మొదలైంది.న్యాయస్థానం వెలువరించిన తీర్పు ప్రకారం నిమిష ప్రియకు బుధవారం ఉరి శిక్ష అమలు చేయాలి. కానీ ఉరి శిక్షను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్టు యెమెన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కేంద్ర విదేశాంగ శాఖ జరుపుతున్న చర్చల వల్ల ఉరిశిక్ష వాయిదా పడిందని తెలుస్తోంది.. సోమవారం నిమిషప్రియ ఉరిశిక్ష పై సుప్రీంకోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేయగా.. ఆ పిటిషన్ ను విచారించిన సుప్రీంకోర్టు.. కేంద్ర ప్రభుత్వాన్ని వివరణ అడిగింది..”ఇప్పటికే చేయాల్సింది మొత్తం చేసేసాం. నిమిష ప్రియ విషయంలో అనేక దఫాలుగా చర్చలు జరిగినప్పటికీ ముందడుగు పడలేదు. అక్కడ షరియా చట్టాలు అమలవుతుంటాయని” కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. అయితే అలా చెప్పిన ఒక్కరోజులోనే కేంద్ర విదేశాంగ శాఖ యెమెన్ ప్రభుత్వంతో నిరంతరం చర్చలు జరపడం వల్ల నిమిషప్రియ ఉరిశిక్ష వాయిదా పడింది.. అయితే ఈ ఉరిశిక్ష వాయిదా పడుతుందా.. లేకుంటే పూర్తిగా రద్దు అవుతుందా అనేది మరికొద్ది రోజుల్లో తేలుతుంది.

# గల్వాన్ ఘర్షణల తర్వాత తొలిసారి.. చైనా పర్యటనకు మోదీ..!

**దిల్లీ:** లద్దాఖ్ సరిహద్దుల్లో సైనికుల మధ్య ఘర్షణతో భారత్-చైనా మధ్య స్తంభించిన దౌత్య సంబంధాలను పునరుద్ధరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ తరుణంలో ఓ కీలక పరిణామం చోటుచేసుకోనుంది. మరికొన్ని రోజుల్లో భారత ప్రధాని నరేంద్రమోదీ చైనా పర్యటనకు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. వచ్చే నెలలో జరిగే ఎస్‌సీఓ సదస్సుకు ప్రధాని హాజరుకానున్నట్లు సమాచారం. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఆగస్టు 31-సెప్టెంబరు 1 తేదీల్లో తియాంజిన్ వేదికగా షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ శిఖరాగ్ర సదస్సు జరగనుంది. ఈ భేటీలో మోదీతో పాటు రష్యా అధినేత పుతిన్, ఇతర దేశాధినేతలు పాల్గొనున్నట్లు సమాచారం. బీజింగ్ పర్యటనలో భాగంగా చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దేశాధినేతలిద్దరూ గతేడాది అక్టోబరులో రష్యాలో జరిగిన బ్రిక్స్ సదస్సు సందర్భంగా ముఖాముఖీగా సమావేశమైన సంగతి తెలిసిందే.

### భద్రత సవాళ్లకు దీటుగా ఎస్‌సీవో

2020 తర్వాత నుంచి మోదీ చైనాకు వెళ్లడం మళ్లీ ఇప్పుడే కానుంది. తొలిసారిగా 2015లో బీజింగ్‌కు వెళ్లిన భారత ప్రధాని.. ఇప్పటివరకు ఐదుసార్లు ఆ దేశంలో పర్యటించారు. అయితే, ఐదేళ్ల క్రితం తూర్పు లద్దాఖ్‌లోని గల్వాన్ లోయలో ఇరుదేశాల మధ్య సైనికుల ఘర్షణతో సంబంధాలు దెబ్బతిన్నాయి. వీటిని పునరుద్ధరించేందుకు ఇప్పుడు చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే ఇటీవల భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ చైనాలో పర్యటించి జిన్‌పింగ్‌తో భేటీ అయ్యారు. ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాల్లో ఇటీవలి పరిణామాల గురించి వీరివురూ చర్చించారు. అంతకుముందు ఎస్‌సీవో సభ్యదేశాల విదేశాంగ మంత్రుల సదస్సులో జైశంకర్ ప్రసంగిస్తూ.. ఉగ్రవాద సవాళ్లను ఎదుర్కొనే విషయంలో ఏమాత్రం రాజీ పడకూడదని గట్టిగా చెప్పారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నారీశక్తి కార్యక్రమం




**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్:** పొందూరు మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్థానిక ఎస్. ఐ సత్యన్నారాయణ నారీశక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు ,మహిళల రక్షణ కొరకు ఉన్న చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్క మహిళా చట్టా లపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అప్రమత్తంగా ఉంటూ చుట్టూ ఉన్న పరిసరాలను ,మనుషులను పరిశీలిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని ,క్రమశిక్షణ తో చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. మహిళల పై జరుగుతున్న అఘాయిత్యాలకు అడ్డు కట్ట వేసేందుకు ఎన్నో చట్టాలు అమలు లోకి వస్తున్నాయని తెలిపారు. ఎటువంటి ఇబ్బందులను ఎదుర్కొన్న వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. మహిళల పై అఘాయిత్యాలకు పాల్పడిన ,ఇబ్బందులకు గురి చేసిన అటువంటి వారికి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ,కళాశాల సిబ్బంది ,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల( అటానమస్) విద్యార్థుల విజయకేతనం




**రాయచోటి ప్రజా జ్యోతి జూలై 16** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల( అటానమస్ ) ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం రెండవ సెమిస్టర్ విద్యార్థినీ విద్యార్థులు, యూనివర్సిటీ విడుదల చేసిన ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనపరిచి అత్యుత్తమ ఫలితాలు సాధించారని శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో . తపస్విని 94.3 % తో మొదటి ర్యాంకు , పి. లక్ష్మీదేవి 87.3% తో రెండవ ర్యాంకు బి.అంజలి 86.6% తో మూడవ ర్యాంకు, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగము నుంచి ఎస్. సనా 92.6% తో మొదటి ర్యాంకు, కే. యోగ దీపిక 91.6% తో రెండవ ర్యాంకు , బి. నవ్య 91.5% తో మూడవ ర్యాంకు సాధించి యూనివర్సిటీ స్థాయిలో అగ్రగామిగా నిలిచారని తెలియజేశారు .ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ విద్యార్థులను మరియు ఫలితాల సాధనలో భాగమైన అధ్యాపకులను అభినందిస్తూ, నాక్ బి ప్లస్ మరియు అటానమస్ హోదాలతో ఉన్నత ప్రమాణాలతో కూడిన సాంకేతిక విద్యను

## ప్రజలకు సకాలంలో నాణ్యమైన విద్యుత్ ను అందించాలి

**ప్రజాదర్బార్ కార్యక్రమంలో అధికారులకు ఆదేశాలు ఇచ్చిన మంత్రి మండిపల్లి**



**రాయచోటి ప్రజా జ్యోతి జూలై 16** రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు తన క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి విద్యుత్ అధికారులకు ప్రజలకు సకాలంలో నాణ్యమైన విద్యుత్తును అందించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా కొంతమంది అధికారులు, నేతలు మరియు ప్రజలు మంత్రికి పుష్పగుచ్చంతో సత్కరించి సన్మానించారు..

## శ్రీశ్రీశ్రీ దర్గా స్వామిజి 95 వ జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి గారు



**రామాపురం ప్రజా జ్యోతి జూలై 16** రామాపురం మండలం, నిలకంఠావ్ పేట గ్రామం లో శ్రీశ్రీశ్రీ సద్గురు దర్బార్ సాయి మందిరం లో దర్గా స్వామీజీ 95వ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యకమాముకు ముఖ్య అతిధిగా మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి గారు పాల్గొని స్వామి వారికీ పూజలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో శంకర్ స్వామి, చిన్నరెడ్డి, చెన్నారెడ్డి చంద్రశేఖర్, తులసి రామ్, భక్తులు పాల్గొన్నారు

## ఆగ్రి ఆర్మీ సేవ సమస్త ఆధ్వర్యంలో రక్తదానం



**రాయచోటి ప్రజా జ్యోతి జూలై 16** అన్నమయ్య జిల్లా సుండుపల్లె కి చెందిన గర్భిణీ స్త్రీ కి అకస్మాత్తుగా రక్తం అవసరమని సూచించడంతో వెంటనే రాయచోటి వ్యవస్థాపకుడు బిందు రెడ్డి ను మరో సోషల్ ఆక్టివిస్ట్ అహ్మద్ సంప్రదించడంతో మా తమ్ముడు వంశీ ని పిలిపించి బి నెగెటివ్ రక్తం అందజేశారు దీంతో గర్భిణీ స్త్రీ కి ప్రాణాపాయం తప్పినట్లు వ్యవస్థాపకుడు బిందు రెడ్డి తెలిపారు తాము రక్తం అవసరమైన వారికి అన్నివేళలా ముందుండి తమ సంస్థ ద్వారావీలైనంతవరకు అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు రక్తదానం ప్రాణదానం తో సమానం అని యువకులు రక్తదానం చేయడం వల్ల ఇతరులకు ప్రాణదానం చేసినట్లు అవుతుందని ఈ విషయం గమనించి యువకులు రక్తదానం చేయాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో దీపా బ్లడ్ బ్యాంక్ సిబ్బంది సులోచన పాల్గొన్నారు

# బనకచర్లతో ఎగువ రాష్ట్రాలకు ఎలాంటి నష్టం ఉండదు

-మొదటిపేజీ తరువాయి

గంటన్నరపాటు సీఎస్‌లు, నీటిపారుదలశాఖ ఉన్నతాధికారులతో సమీక్షించారు.

**బనకచర్లతో ఎగువ రాష్ట్రాలకు ఎలాంటి నష్టం ఉండదు: ఏపీ**

గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు అనుసంధానం సింగిల్ పాయింట్ అజెండాను ప్రతిపాదించిన ఏపీ.. ఈ ప్రాజెక్టు లక్ష్యాలను నివేదిక రూపంలో సమర్పించింది. సముద్రంలో వృథాగా కలిసే జలాలనే వినియోగిస్తామని వివరించింది. ఈ సందర్భంగా గోదావరిలో వందేళ్ల సరాసరి ప్రవాహాల గణాంకాలను పేర్కొంది. ఏటా 3వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయని తెలిపింది. బనకచర్ల ద్వారా గరిష్ఠంగా 200 టీఎంసీలే తరలిస్తామని వివరించింది. ఈ ప్రాజెక్టు వల్ల ఎగువ రాష్ట్రాలకు ఎలాంటి నష్టం ఉండదని..11 ఏళ్లుగా తెలంగాణలో కట్టిన ఏ ప్రాజెక్టుకూ అభ్యంతరం చెప్పలేదని పేర్కొంది. దిగువ రాష్ట్రంగా తమ చర్యలను తెలంగాణ, కేంద్ర ప్రభుత్వం అర్థం చేసుకోవాలని కోరింది.

**తెలంగాణ ప్రతిపాదించిన 13 అంశాలివే..**

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, డిండి ఎత్తిపోతల పథకానికి అనుమతులు ఇవ్వాలి.

శ్రీశైలం నుంచి వేరే బేసిన్‌కి ఆంధ్రప్రదేశ్ నీటి తరలింపు పనులను వెంటనే ఆపేయాలి



ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రారంభించిన ప్రాజెక్టులకు సహకరించేలా కృష్ణా ట్రైబ్యునల్‌లో మద్దతుగా వాదించేలా ఏపీని ఒప్పించాలి

కృష్ణానదీ జలాలను వేరే బేసిన్‌కు తరలించకుండా కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు చర్యలు తీసుకునేలా ఆదేశించాలి. కృష్ణా జలాలను అక్రమ తరలింపును అడ్డుకునేందుకు టెలిమెట్రీలను ఏర్పాటు చేసేందుకు ఏపీ అంగీకరించాలి.

తుంగభద్ర బోర్డు నీటి తరలింపుపై చర్చించాలి.

రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పథకంపై ఎన్జీటీ ఉత్తర్వులను అమలు చేసే విధంగా కేంద్ర జలశక్తి శాఖ చర్యలు తీసుకోవాలి. ఈ పథకంపై చట్టపరంగానే ముందుకు వెళ్లాలి.

శ్రీశైలం కుడి కాలువ ద్వారా ఎక్కువ నీటి తరలింపును నియంత్రించాలి.

శ్రీశైలం ప్రాజెక్టులో కొత్త ప్రాజెక్టులు హంద్రీనీవా, వెలిగొండ, గురు రాఘవేంద్ర నిర్మాణాలను నియంత్రించాలి.

శ్రీశైలం డ్యాం సేఫ్టీకి తగిన చర్యలు తీసుకోవాలి.

శ్రీశైలం నుంచి నీటి తరలింపు ద్వారా విద్యుత్ ఉత్పత్తికి తీవ్ర విఘాతం కలుగుతోంది.. దీనిని అడ్డుకోవాలి.

పోలవరం ప్రాజెక్టు తరహాలోనే ఇచ్చంపల్లి ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వాలి. ఇచ్చంపల్లి నుంచి కావేరికి గోదావరి జలాల తరలింపుకు మేము సిద్ధం. అందులో 200 టీఎంసీల నీటిని వాడుకునేందుకు అనుమతులు ఇవ్వాలి.

సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వాలి.

ప్రాణహిత-చేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్టుకు ఏఐబీపీ కింద నిధులు ఇవ్వాలి. మహారాష్ట్ర ప్రభుత్వంతో కేంద్ర ప్రభుత్వమే చర్చలు జరిపి తుమ్మిడి హట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణానికి సహకరించాలి.

# మళ్లీ యనమల యాక్టివ్

**కాకినాడ :** సీనియర్ నేత మాజీ మంత్రి యనమల రామకృష్ణుడిలో మళ్లీ ఆశలు పెరిగాయి. మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతి రాజుకు గవర్నర్ పదవి దక్కడంతో తనకు కూడా పార్టీ హైకమాండ్ ఏదో ఒక పదవి ఖచ్చితంగా ఇస్తుందన్న నమ్మకం పెరిగిపోయిందట. అశోక్ గజపతిరాజు లాగానే తాను కూడా పార్టీలో సీనియర్ నేత కావడంతో పాటు క్లిష్ట సమయంలో చంద్రబాబు కు అండగా నిలబడటంతో తనకు ఖచ్చితంగా పదవి లభిస్తుందన్న భావనలో ఉన్నారు. అశోక్ గజపతి రాజు కుమార్తె ఆదితి గజపతి రాజుకు కూడా గత ఎన్నికల్లో విజయనగరం టిక్కెట్ ఇవ్వగా, యనమల కుమార్తె దివ్యకు తుని నియోజకవర్గం టిక్కెట్ ఇచ్చింది. తునిలో యనమల దివ్య గెలిచింది. సుదీర్ఘకాలం తర్వాత తుని నియోజకవర్గంలో టీడీపీ గెలిచింది. ఎమ్మెల్సీ పదవి ఇవ్వకపోవడంతో తనకు పెద్దల సభకు పంపాలని యనమల రామకృష్ణుడు బలంగా కోరుకుంటున్నారు. పార్టీ కోసం ఇప్పటి వరకూ తాను చేసిన కృషి, పడిన శ్రమను హైకమాండ్ గుర్తించకపోతుందా? అని యనమల బలంగా నమ్ముతున్నారు. అందుకే ప్రస్తుతం యనమల రామకృష్ణుడు మౌనంగానే ఉంటున్నారు. అదే సమయంలో తుని నియోజకవర్గానికే పరిమితమయ్యారు. అలాగని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మీద విమర్శలు మానుకోలేదు. అంటే ఖచ్చితంగా చంద్రబాబు తనవైపు చూస్తారని యనమల గట్టిగా విశ్వసిస్తున్నారు. తనలాంటి సీనియర్ నేతలను, సామాజివర్గానికి చెందినవారిని పక్కన పెట్టే అవకాశం లేదని కూడా అంచనా వేస్తున్నారు. అధికారంలోకి వచ్చిన ప్రతిసారీ... ఆయన వయసుతో పాటు కొన్ని ప్రత్యేక పరిస్థితులు టీడీపీ అధినాయకత్వం మంత్రిపదవికి దూరం పెట్టింది. టీడీపీ అధికారంలోకి వచ్చిన ప్రతిసారీ యనమల రామకృష్ణుడు మంత్రి పదవిలో ఉంటారు. ఆయనకు తూర్పు గోదావరి జిల్లా నుంచి నియోజకవర్గం ఫిక్స్ అయినట్లేనని



ఎవరైనా లెక్కలు వేసుకుంటారు. పైగా చంద్రబాబుకు యనమల అత్యంత సన్నిహితుడిగా ముద్రపడింది. అనేక కష్ట సమయాల్లో పార్టీకి అండగా నిలిచారన్న పేరు కూడా పార్టీలో యనమల రామకృష్ణుడికి ఉంది. సీనియర్ నేత అయినా ఆయన సేవలను ఉపయోగించుకుంటారని అందరూ భావించారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యనమల రామకృష్ణుడుకు మంత్రివర్గంలో చోటు దక్కకపోవడంతో అప్పుడే కొంత సందిగ్ధత మొదలయింది.. గత వైసీపీ హయాంలో మూడు రాజధానుల ప్రతిపాదన పెట్టినప్పుడు యనమల రామకృష్ణుడు శాసనమండలిలో తన రాజకీయ చతురతను ఉపయోగించి బిల్లు ఆమోదం పొందకుండా అడ్డుకోగలిగారు. ఇలా ఎలా చూసినా యనమల రామకృష్ణుడికి పదవి గ్యారంటీ అన్న ప్రచారం ఊపందుకుంది. మరొక వైపు అశోక్ గజపతిరాజుకు కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన ఏడాది తర్వాత గోవా గవర్నర్ గా నియమించడంతో ఇక తనను కూడా ఇటు రాజ్యసభ కు కాని, అటు గవర్నర్ గా పంపుతారన్న నమ్మకం యనమల రామకృష్ణుడి వర్గంలో పెరిగిపోయింది. అందుకే ఇక యనమల రానున్న రోజుల్లో మరింత యాక్టివ్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరి హైకమాండ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటున్నది భవిష్యత్ లో తేలనుంది.

# లిక్కర్ ఫైల్స్ కొలిక్కి వచ్చినట్టేనా

# ఇవాళ చార్జిషీట్ దాఖలు

**విజయవాడ :** అసలు ఎపిసోడ్ ఇప్పుడే స్టార్ట్ అయింది. అరెస్టులు, విచారణలు, కస్టడీలు..ఇవన్నీ ఆల్‌మోస్ట్ కంప్లీట్ అయినట్లే. కానీ కీలక దశలో ఉన్న లిక్కర్ కేసులో నిందితులకు బెయిల్ రాకుండా అడ్డుకోవడమే సిట్ ముందున్న ప్రధాన లక్ష్యం. అందుకోసం కోర్టులో సబ్‌మిట్ చేసేందుకు పకడ్బందీగా ఆధారాలు సేకరిస్తోందట సిట్. ముడుపుల వ్యవహారం ఏంటి..ఎవరెవరికి లింకులు ఉన్నాయి..ఏ నెంబర్ కార్లు వాడారు..ఫోన్ సంభాషణలు ఏంటి..ఇలా ప్రతీ ఒక్కటి పక్కా స్కెచ్ ప్రకారం జరిగిందని ప్రూవ్ చేసేందుకు తీవ్ర కసరత్తే చేస్తోందట సిట్ టీమ్. లేటెస్ట్ టెక్నాలజీతో మద్యం ముడుపుల వీడియోలను సేకరించినట్లు తెలుస్తోందిడెన్లలో దాచిన డబ్బులు, వాటిని నిందితులు సెల్‌ఫోన్లలో షూట్ చేసిన వీడియోలు దొరికినట్లు చెబుతున్నారు. నిందితుల నుంచి అధికారులు స్వాధీనం చేసుకున్న సెల్‌ఫోన్ల నుంచి ఈ వీడియోలను స్వాధీనం చేసుకున్నారని అంటున్నారు. ఎన్నికల తర్వాత నిందితులు ముందు జాగ్రత్తగా తమ సెల్‌ఫోన్ల నుంచి ఆ వీడియోలను డిలీట్ చేశారట. అధికారులు ఆ సెల్‌ఫోన్లను ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీకి పంపి డిలీట్ చేసిన వీడియోలను రిట్రీవ్ చేశారని చెప్పుకుంటున్నారు.మద్యం డీలర్ల నుంచి ముడుపులు వసూలు చేశాక పెద్దలకు చేరవేసేవరకు..అంతా లిక్కర్ స్కామ్‌లో కీలక సూత్రధారిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజ్ కసిరెడ్డి డైరెక్షన్‌లో జరిగిందట. నిందితులు లిక్కర్ సొమ్ము పంపిణీకి ముందు వీడియోలు తీశారని అంటున్నారు. డెన్లలో దాచిన డబ్బుల వివరాలను సెల్‌ఫోన్లలో వీడియోలు తీసి పెట్టుకున్నారట. ఎన్నికల తర్వాత అలర్ట్ అయిన రాజ్ కసిరెడ్డి తాను ఏర్పాటు చేసుకున్న వసూళ్ల నెట్‌వర్క్‌లోని ప్రతి వ్యక్తినీ హైదరాబాద్‌కు పిలిపించి వారి సెల్‌ఫోన్లు తీసుకున్నాడని విచారణలో తేలిందంటున్నారు.ప్రతి ఫోన్‌కూ కనీసం లక్ష రూపాయలకు తగ్గకుండా ఇచ్చి కొత్త ఫోన్ తీసుకోవాలని సూచించాడట. ఇక లిక్కర్ ఆర్డర్లు పెట్టిన కంప్యూటర్లను డిపోల్లో ధ్వంసం చేశారట. అయినా కొన్ని వీడియో ఫుటేజ్‌లతో పాటు చాటింగ్‌లు, ఫొటోలు బయటపడ్డట్లు తెలుస్తోంది. సిట్ అధికారులు త్వరలో దాఖలు చేయనున్న చార్జిషీట్‌లో ఈ ఆధారాలను పొందుపరచనున్నట్లు తెలుస్తోంది.లిక్కర్ కేసులో ఓ స్కెచ్ ప్రకారం దోపిడీ జరిగిందని విచారణలో తేలిందంటున్నారు. సిట్ ఇప్పటి వరకూ 40 మందిని నిందితులుగా చేర్చింది. రాజ్ కసిరెడ్డితో పాటు మాజీ సీఎం జగన్ సెక్రటరీ ధనుంజయ్ రెడ్డి, వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డితో పాటు తొమ్మిది మందిని అరెస్టు చేసింది. సాక్షులు, అనుమానితులను 200మందికి పైగా విచారించింది. ఈ కేసులో భాగస్వామ్యం ఉన్న పది మందికిపైగా విదేశాలకు పారిపోయారు. ఈ కేసు విచారణలో మూడు నెలలకు పైగా సిట్ సేకరించిన ఆధారాలు ఈ నెల 17న విజయవాడ ఏసీబీ కోర్టుకు చేరనున్నాయి.మద్యం ముడుపుల వసూళ్లు, డెన్‌లలో దాచడం, కీలక వ్యక్తులకు పంపడం, ఎన్నికల్లో అభ్యర్థులకు పంపిణీ చేయడం, కీలక వ్యక్తుల పాత్ర, బినామీల ఆస్తులు, హవాలా మార్గంలో విదేశాలకు తరలించడం వంటివి చార్జిషీట్‌లో మెన్షన్ చేసే అవకాశం ఉందంటున్నారు. పది రోజులకు పైగా ఇదే పనిలో బిజీగా ఉన్న సిట్ అధికారులు లీగల్ ఎక్స్‌పర్ట్స్‌తో చర్చిస్తున్నారట. సూత్రధారులెవరు, పాత్రధారులెవరనే దానిపై టెక్నికల్ ఎవిడెన్స్‌తో పక్కా ఆధారాలను సేకరించి కోర్టులో చార్జిషీట్ వేయబోతున్నారట.ఎక్సైజ్ అధికారులు, గత ప్రభుత్వ పెద్దలు, వైసీపీ నేతల పాత్రపై కూడా ఇప్పటివరకు తాము కలెక్ట్ చేసి అన్ని ఎవిడెన్స్‌ను సిట్ కోర్టుకు సబ్‌మిట్ చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 21 నాటికి రిమాండ్ ఖైదీగా రాజ్ కసిరెడ్డి జ్యుడీషియల్ కస్టడీ 90 రోజులు పూర్తి అవుతుంది. ఈ లోపు చార్జిషీట్ వేయకపోతే డిఫాల్ట్‌గా బెయిల్ వస్తుంది. దీంతో ప్రధాన నిందితుడిగా అలిగేషన్స్ ఫేస్ చేస్తున్న రాజ్‌కసిరెడ్డి బయటికి వస్తే..కేసు మొత్తం తారుమారైపోతుందని సిట్ భావిస్తోందట. అందుకే చాలా పకడ్బందీగా..లీగల్ ఎక్స్‌పర్ట్స్ ఒపీనియన్‌తో చార్జిషీట్ దాఖలు చేయనున్నట్లు సమాచారం.ఓ వైపు విజయసాయిరెడ్డి సిట్ విచారణ బాకీ ఉంది. ఇప్పటికే ఆయన ఓ సారి సిట్ ముందుకెళ్లి..ఇన్ అండ్ ఔట్ అంతా చెప్పేసి..అందరినీ ఇరకాటంలో పెట్టేశారు. ఇప్పుడు మరోసారి ఆయన సాక్షిగా సిట్ ముందు హాజరుకాబోతున్నారు. ఈసారి విజయసాయి ఏం చెప్తారనే టెన్షన్ ఓ వైపు కొనసాగుతూనే ఉంది. ఇక ఇప్పుడు ఛార్జిసీట్ అంశం ఇంకా ఉత్కంఠ రేపుతోంది. రాజ్‌కసిరెడ్డికి బెయిల్ రావడం..రాకపోవడం పక్కన పెడితే..ఆయనతో ఎవరికి లింకులు ఉన్నాయని సిట్ ఆరోపిస్తుందో..ఎలాంటి ఆధారాలను బయటపెడుతుం దోనన్న ఆందోళన అయితే ఫ్యాన్ పార్టీ పెద్దల్లో కనిపిస్తుందం టున్నారు.

## ఏడాదిలో 10లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించాం

-మొదటిపేజీ తరువాయి

చాలా అవకాశాలు ఉన్నాయి. విశాఖ, విజయవాడ, తిరుపతి వ్యాపారానికి అనుకూల నగరాలు. విశాఖకు గూగుల్ రాబోతోంది. రాష్ట్రంలో పేదరిక నిర్మూలన కోసం పీ-4 పాలసీ తీసుకొచ్చాం" అని చంద్రబాబు వివరించారు.

## కరేడు రైతులను తరిమేయాలని చూస్తున్నారు

-మొదటిపేజీ తరువాయి

అనుబంధ పరిశ్రమ గుడ్లూరు మండలం చేవూరు, రావూరులో భూములు ఇచ్చేందుకు రైతులను ఒప్పించాం. ఇందుకోసం ఇండోసోల్ కంపెనీతోనే సుమారు రూ.500 కోట్లు రైతులకు పరిహారంగా ఇప్పించాం. ఆ భూముల్లో ఆ కంపెనీ ఏర్పాటవుతున్న దశలో కూటమి ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరిస్తోంది. వారి డబ్బుతో వారికి కేటాయించిన భూములను వారికి ఇవ్వకుండా కరేడుకు వెళ్లిపొమ్మంది. కరేడులో సారవంతమైన, ఏటా రెండు పంటలు పండే భూములు ఇవ్వాలని రైతులపై ఒత్తిడి తెస్తోంది. రైతులకు ఆ భూములు ఇవ్వడం ఏమాత్రం ఇష్టం లేకపోయినా ఇవ్వాల్సిందేనని బలవంతం చేస్తోంది. ఇది ఎంత మాత్రం సరికాదు. ఇండోసోల్‌కు కేటాయించిన భూములను బీపీసీఎల్‌కు ఇచ్చి, ఇండోసోల్‌కు పొగ పెట్టి పొమ్మంటోంది. బీపీసీఎల్‌కు ఇవ్వాలనుకుంటే ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు జిల్లాలో ప్రభుత్వ భూములు సరిపడా ఉన్నాయి. అలా చేయకుండా రైతులకు ఏమాత్రం ఇష్టం లేని భూములు కేటాయిస్తున్నామని చెప్పి ప్రభుత్వం వివాదం రాజేసింది. ఇది ముమ్మాటికీ కుట్రే. సారవంతమైన భూములు కోల్పోతామని కరేడు రైతులు ఎంతగానో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇండోసోల్ సొంత ఖర్చుతో ప్రభుత్వం సేకరించిన భూములను వారికి ఇవ్వకుండా, మరోచోటుకు వెళ్లమనడం పరిశ్రమలను తరిమేసే కుట్రే అవుతుంది. చంద్రబాబుకు పరిశ్రమలను ఏర్పాటు చేయాలనే ఉద్దేశం లేదు. పరిశ్రమలను పెట్టే వారిని బెదిరించి డబ్బులు దండుకునే ప్రయత్నం చేస్తున్నారు అని చెప్పుకొచ్చారు. కరేడు రైతులకు వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుంది. ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తుంది అని హామీ ఇచ్చారు.

**కావాలనే నా సెక్యూరిటీ తగ్గించారు: వైఎస్ జగన్**

చంద్రబాబు ప్రతీ ఆలోచనలోనూ కుట్రే ఉంటుందని ఆరోపించారు వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్. కుట్రలతోనే తన పర్యటనల్లో కావాలని ఉద్రిక్తతలు.. తన సెక్యూరిటీ తగ్గించారని వైఎస్ జగన్ చెప్పుకొచ్చారు. చంద్రబాబు ఆదేశాలతోనే పోలీసులు మాకు సహకరించలేదు.. జెడ్ ప్లస్ కేటగిరి సెక్యూరిటీ ఉన్నప్పటికీ ఇవ్వలేదు అంటూ మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు రాజకీయ పార్టీలకు ఉండదా?. ప్రజలను చైతన్యవంతుల్ని చేయడం, మీటింగ్‌లు పెట్టుకోవడం.. ఇవన్నీ హక్కులే కదా. మరి రాజకీయ పార్టీకి ఉండాల్సిన మౌలిక హక్కులు నలభై ఏళ్ల రాజకీయానుభవం ఉన్న చంద్రబాబుకి తెలీదా?. కుట్రలతోనే నా పర్యటనల్లో ఉద్రికత్తలు చోటుచేసుకుంటున్నాయి. చంద్రబాబు ఆదేశాలతోనే పోలీసులు మాకు సహకరించలేదు. నాకు జెడ్ ప్లస్ కేటగిరి సెక్యూరిటీ ఉన్నప్పటికీ ఇవ్వడం లేదు. చంద్రబాబుకు నచ్చినప్పుడు సెక్యూరిటీ ఇస్తాడు.. ఇష్టం లేకపోతే సెక్యూరిటీ ఇవ్వడు అని తెలిపారు. పెదనలో సభ పెట్టిన నేతలందరిపై కేసులు పెట్టారు. నా పర్యటనలు అయ్యాక తప్పుడు కేసులు పెడుతున్నారు. మిర్చి యార్డుకు వెళ్లి రైతులకు సంఘీభావం తెలపడం తప్పా?. పొగాకు రైతులకు సంఘీభావంగా వెళ్తే కేసులు పెట్టారు. మా పార్టీ కార్యకర్త కురుబ లింగయ్యను చంపి, మా పార్టీ నేత తోపుదుర్తిపై కేసు పెట్టారు. మా వాళ్లను మేం పరామర్శించినా కేసులు పెడుతున్నారు. మళ్లీ చంద్రబాబే దాన వీర కర్ణ సినిమా రేంజ్‌లో యాక్టింగ్ చేస్తున్నారు. చంద్రబాబు యాక్టింగ్‌లో ఎన్టీఆర్ యాక్టింగ్ కూడా దిగదుడుపే' అని సెటైర్లు వేశారు.

## కృష్ణ,గోదావరి నదీ జలాలపై తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చర్చలు సఫలం

-మొదటిపేజీ తరువాయి

నిర్ణయాలు తీసుకున్నా రన్నారు. అందులో మొదటిది ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని రిజర్వాయర్ల నుంచి కాలువలకు వెళ్లే అవుట్ ఫ్లో కు సంబంధించి టెలిమీటర్లు ఏర్పాటు చేయాలనే నిర్ణయంపై ఇరు రాష్ట్రాలు అంగీకారం తెలిపాయి. రెండవది తెలుగు జాతి సంపద అయిన శ్రీశైలం ప్రాజెక్టును ఆంధ్ర, తెలంగాణ రెండు రాష్ట్రాలు కలసి కాపాడుకోవాలి. ఈ ప్రాజెక్టు మరమ్మతుల విషయంలోనూ, ప్లంజ్ పూల్ రక్షణ విషయంలోనూ సిడబ్ల్యూసి సిఫార్సులు, నిపుణుల సూచనలు సత్వరమే పాటించి చర్యలు తీసుకోవాలనే అంశంపై ఇరు రాష్ట్రాలు ఏకాభిప్రాయం వ్యక్తం చేసి అంగీకారం తెలిపాయి. మూడో అంశమైన కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డ్ ( కె ఆర్ ఎం బి ) అమరావతి లోను, గోదావరి రివర్ మేనేజ్మెంట్ బోర్డ్( జి ఆర్ ఎం బి ) హైదరాబాదులోను ఉండాలని నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి రామానాయుడు వివరించారు. అలాగే మరో ముఖ్యాంశమైన పోలవరం బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన నివేదిక పైన , తెలంగాణ ప్రభుత్వం చెప్పిన అభ్యంతరాల పైన సానుకూల స్పందన వ్యక్తం అయినట్లు మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి అనేక సాంకేతిక అంశాలు ముడిపడి ఉన్నందున..ఇరు రాష్ట్రాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఒక కమిటీ వేయాలని ఉభయ రాష్ట్రాలు నిర్ణయించినట్లు నిమ్మల స్పష్టం చేశారు. ఈ కమిటీలో సాంకేతిక నిపుణులు, అడ్మినిస్ట్రేటివ్ అధికారులు ఉభయ రాష్ట్రాలకు సంబంధించి ఉంటారని ఆయన చెప్పారు. ఈ కమిటీ సిడబ్ల్యుసి ఆధ్వర్యంలో పనిచేస్తుందన్నారు. కాలయాపన లేకుండా వచ్చే సోమవారం లోపునే కమిటీ నియామకం జరుగుతుందన్నారు. అలాగే గోదావరి నది నుంచి ఏటా సముద్రంలో కలసిపోతున్న 3000 టీఎంసీల నీటి వృధాపై కూడా కమిటీ ఆరా తీసి తమ నివేదికలో పొందుపరుస్తుందని మంత్రి రామానాయుడు చెప్పారు. రాష్ట్రాలు వేరైనా, పార్టీలు వేరైనా తెలుగుజాతి ఒకటేనన్న స్నేహపూర్వక వాతావరణం లో ఢిల్లీ సమావేశం జరగటం గొప్ప శుభ పరిణామంగా జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అభివర్ణించారు.

## వైసీపీ నేతల నిందల్ని మోస్తూ సేవాతత్వంతో ముందుకు

**నెల్లూరు :** ఏపీలో సుపరిపాలన తొలి అడుగు పెద్ద ఎత్తున జరుగుతోందని.. సూపర్ సిక్స్ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. ఈరోజు (బుధవారం) మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. మర్రిపాడు మండలంలో రూ.4.62 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరిగాయన్నారు. ఆత్మకూరులో 42 వేల కుటుంబాలను కలిశామని.. మిగిలిన కుటుంబాలను కూడా కలుస్తామని తెలిపారు. మెట్ట ప్రాంతమైన ఆత్మకూరుకు తాగు, సాగునీరు అందించేందుకు రూ.1800 కోట్లతో హైలెవల్ కెనాల్ తెచ్చామని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వం పనులు నిలిపేయగా, ఇప్పుడు మళ్లీ పనులు ప్రారంభించామన్నారు. హై లెవల్ కెనాల్‌తో లక్ష కుటుంబాలకు సాగునీరు, తాగునీరు అందించవచ్చని మంత్రి వెల్లడించారు. రూ.549 కోట్లతో వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి అనుమతులు వచ్చాయన్నారు. కడప, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోని పలు మెట్ట ప్రాంతాలకు వెలుగొండతో మేలు జరుగుతుందన్నారు. కేంద్రం జలజీవన్ మిషన్‌కు గతంలో రూ.28 వేల కోట్ల నిధులు ఇచ్చిందని.. కానీ గత ప్రభుత్వం దున్నపోతు మీద వానపడ్డట్టు వ్యవహరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. ప్రధాని మోదీతో చర్చించి, మరో రెండేళ్ల కాలం పొడిగించేలా చేశారని తెలిపారు. సోమశిల నీటిని మర్రిపాడు ప్రజలకు అందించి, వారి కళ్లలో ఆనందం చూడటమే లక్ష్యమని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం రూ.10.5 లక్షల కోట్ల భారం ఇచ్చి వెళ్లిందని... ఓ వైపు ఆ అప్పులు తీరుస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నామన్నారు. హింద్రీనీవా ప్రాజెక్ట్‌కు రూ.3900 కోట్లు కేటాయించారని.. హింద్రీనీవాను కుప్పం వద్ద కావేరీ నదిలో కలపబోతున్నామని చెప్పారు. వైసీపీ నేతల నిందల్ని మోస్తూ సేవాతత్వంతో ముందుకు సాగుతున్నామన్నారు. రౌడీయిజం, గూండాయిజం, గంజాయి బ్యాచ్‌లు, మాఫియాలు పెట్రేగిపోతున్నాయని... వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రధానంగా కాలేజీలు, స్కూళ్ల వద్ద తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. పాలిటెక్నిక్ కాలేజీలను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని... యువత ఉపాధికి గండికొట్టిందని మండిపడ్డారు. ఆత్మకూరులో ఆగస్టు 1న 50 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నామని తెలిపారు. 1200 నుంచి 1400 మందికి స్పాట్‌లో ఉద్యోగాలు ఇవ్వనున్నారని.. యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు.

# సంబేపల్లి వైస్ ఎంపిపి స్థానం వైఎస్ఆర్ సిపి కైవసం

**సంబేపల్లి ప్రజాజ్యోతి జూలై 16** అన్నమయ్య జిల్లా, సంబేపల్లి వైస్ ఎంపిపి స్థానం వైఎస్ఆర్ సిపి కైవసం చేసుకోంది. భారీ బందోబస్తు నడుమ సంబేపల్లి వైఎస్ ఎంపీపీ ఏన్నిక జరిగింది. కట్టుదిట్టంగా ఏన్నికల అధికారులు ఏన్నికలు నిర్వహించారు. గున్నికుంట్ల ఎంపిటిసి కేతంరేడ్డి ను వైఎస్ ఎంపిపి గా ఏకగ్రీవంగా ఏన్నికైనట్లు అధికారులు ధృవీకరించారు. ఈ ఎన్నికలకు నారాయణరెడ్డి పల్లి ఎంపిటిసి దేరంగుల రమాదేవి, రౌతుకుంట ఎంపిటిసి వుడేం చిన్న భద్రయ్య, నాగిరెడ్డిగారిపల్లి ఎంపిటిసి గుండ్లూరు రమాదేవి, శేట్టిపల్లి ఎంపిటిసి మూడే సీతమ్మ, గున్నికుంట్ల ఎంపిటిసి కేతంరేడ్డి శ్రీధర్ రెడ్డి .దుద్యాల ఎంపిటిసి మీసాల భాగ్యమ్మ లు హాజరుకాగా దేవపట్ల ఎంపిటిసి ఆవుల నాగశ్రీ లక్ష్మీ, ప్రకాష్ నగర్ కాలనీ ఎంపిటిసి కేతంరేడ్డి వరలక్ష్మి, సోమవరం ఎంపిటిసి పోతురి రవీంద్ర నాయుడు, సదిపిరాళ్ళపల్లి ఎంపిటిసి గోర్ల హరిత, అడవికమ్మపల్లి ఎంపిటిసి యాట రామరాజు గైర్హాజరయ్యారు. 6 మంది సభ్యులు హాజరయ్యారు కోరం ఉండటంతో నాగిరెడ్డిగారిపల్లి ఎంపిటిసి గూండ్లూరి ప్రతిపాదన మేరకు గున్నికుంట్ల ఎంపిటిసి శ్రీధర్ రెడ్డి పోటీలో నిలిచారు. దుద్యాల ఎంపిటిసి మీసాల భాగ్యమ్మ, నారాయణరెడ్డిపల్లి ఎంపిటిసి దేరంగుల రాజకుమారి లు బలపరిచారు. మరోకరు పోటి చేసేందుకు ఎవ్వరు ముందుకు రాకపోవడంతో శ్రీధర్ రెడ్డి ను వైస్ ఎంపిపి గా ఏన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.

# తోతాపురి మామిడి రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి

విస్తీర్ణం,దిగుబడి ఆధారంగా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపరిహారం నిర్ణయించాలి నాడు కరువుతో ఎండిన మామిడి తోటలు
నేడు మామిడి ధరలు పడిపోవడంతో తోటలు నరికేస్తూన్న రైతులు మండిల,జ్యూస్ ఫ్యాక్టరీ యాజమాన్యాల సిండికేట్ కుట్రలతో పడిపోయిన
ధరలు ప్రభుత్వం మద్దతు ధరను 4o8 రూపాయలు తక్కువ మొత్తం ప్రకటించడంతో పాతాళానికి చేరిన మామిడి ధరలు
ఏకఛత్రాధిపత్యంగా ఉన్న ప్రైవేటు జ్యూస్ ఫ్యాక్టరిలకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం రంగంలో ఫ్యాక్టరీలు నెలకొల్పాలి
వ్యవసాయ మార్కెట్ యార్డులలో మామిడి కాయల అమ్మకాలు కోనుగోలు వేలంపాట ద్వారా నిర్వహించాలి
బందిపోటుల్లా వ్యవరిస్తున్న వ్యక్తిగత మండీలను మూపించాలి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర మొత్తం వెంటనే రైతులకు అందించాలి
మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కిమ్ అమలు చేయలేని, గిట్టుబాటు ధర కల్పించలేని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని చెడ్డపేరు తెచ్చుకోవద్దు
ముదురు తోటలు సంరక్షణ కోసం ప్రభుత్వం నిధులు తక్షణం మంజూరు చేయాలి జ్యూస్ ఫ్యాక్టరీలు,మండీల నిర్వహణకు, మామిడి
తోటలు కాపాడడానికి ప్రభుత్వం ప్రత్యేక మార్గదర్శకాలు ఇవ్వాలి మామిడి రైతులతో చైతన్య సదస్సులు, సమావేశాలు ఏర్పాటు చేయాలి
రైతుల్లో నిబిడకృతమైన నిరాశ, నిస్పృహలను తోలగించి రైతుల మరియు మామిడి చెట్ల ప్రాణాలు కాపాడాలి
రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి డిమాండ్

**రాయచోటి ప్రజా జ్యోతి జూలై 16** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యంగా అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో మామిడి కాయల వ్యాపారులు,మండీల నిర్వాహకులు, జ్యూస్ ఫ్యాక్టరీలు యాజమాన్యాలు సిండికేట్ గా ఏర్పడి జ్యూస్ ఫ్యాక్టరీలు మామిడి పల్ప్ కు వినియోగించే తోతాపురి మామిడి ధరలు పతనానికి కృత్రిమంగా సృష్టించడంతో గిట్టుబాటు ధర లేక పోవడమే కాదు, కనీసం కోత కూలిలకు, రవాణా ఖర్చులకు కూడా డబ్బులు రాకపోవడంతో రైతులు మామిడి కాయలు చెట్లలోనే పండిపోయి రాలిపోయి నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి డిమాండ్ చేశారు. 16 తేదీ బుధవారం ఒక పత్రిక ప్రకటన ద్వారా ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో తోతాపురి మామిడి సాగు విస్తీర్ణం,దిగుబడి ఆధారంగా ఏ మేరకు నష్టం వాటిల్లిందో అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపరిహారం నిర్ణయించాలని ఆయన కోరారు. గతంలో 2002, 2018 సంవత్సరాలలో నాడు ఏర్పడిన కరువుతో ఎండిన మామిడి తోటల దృశ్యాలు మరిచి పోకముందే నేడు వ్యాపార వర్గాల కుట్రలతో మామిడి ధరలు పడిపోవడంతో తన చిన్న పిల్లలా పెంచిన మామిడి తోటలు, భవిష్యత్తు తరాల బతుకులకు ఆదాయం ఇస్తూ ఆధారంగా ఉంటుందనే ఆశలను చంపేస్తూ తన చేజేతులా నరికేస్తూన్న రైతుల దీనస్థితిని ప్రభుత్వాలు కళ్ళతో మాత్రమే కాదు, హృదయంతో చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మామిడి కాయల మండిల,జ్యూస్ ఫ్యాక్టరీ యాజమాన్యాల సిండికేట్ కుట్రలతో పడిపోయిన ధరలు కారణంగా రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరను ప్రభుత్వం తరపున రూ 4 లు మరియు జ్యూస్ ఫ్యాక్టరీల తరపున రూ 8 రూపాయలు తక్కువ మొత్తం ప్రకటించడంతో తోతాపురి మామిడి కాయల ధరలు పాతాళానికి చేరినాయాని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.రాష్ట్రంలో ఏకఛత్రాధిపత్యంగా ఉన్న ప్రైవేటు జ్యూస్ ఫ్యాక్టరిలకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం రంగంలో ఫ్యాక్టరీలు నెలకొల్పే భాధ్యతలు ప్రభుత్వం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే వ్యవసాయ మార్కెట్ యార్డులలో మామిడి కాయల అమ్మకాలు, కోనుగోలులు వేలంపాట ద్వారా నిర్వహించి బందిపోటుల్లా వ్యవరిస్తున్న వ్యక్తిగత మండీలను తక్షణం చూపించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం ఏ ఫ్యాక్టరీ వారు రూ 8-00 లు చోప్పున ఇవ్వలేదని, ప్రభుత్వం తరపున ఇచ్చే రూ 4-00 లు ఇప్పటికీ ఏ రైతులకు ఇవ్వడం జరగలేదని, ప్రభుత్వం ఇచ్చిన హామీ మొత్తం రూ12 లు వెంటనే రైతులకు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కిమ్ అమలు చేయలేని, గిట్టుబాటు ధర కల్పించలేని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని చెడ్డపేరు తెచ్చుకోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలోని ముదురు తోటలు సంరక్షణ కోసం ప్రభుత్వం నిధులు తక్షణం మంజూరు చేయాలని, జ్యూస్ ఫ్యాక్టరీలు,మండీల నిర్వహణకు, మామిడి తోటలు కాపాడడానికి ప్రభుత్వం ప్రత్యేక మార్గదర్శకాలు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఆదే సమయంలో మామిడి రైతులతో చైతన్య సదస్సులు, సమావేశాలు ఏర్పాటు చేయాలని,రైతుల్లో నిబిడీకృతమైన నిరాశ, నిస్పృహలను తోలగించి రైతులతో పాటు మామిడి చెట్ల ప్రాణాలు కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం నెలకొన్న వర్షాభావం, అలుముకుంటున్న కరువు ఛాయలు నేపథ్యంలో పండ్ల తోటలు కాపాడడానికి నీటి రవాణా ఖర్చులకు ముందస్తుగా యుద్ధప్రాతిపదికన నిధులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే రైతుల కష్టాలు, నష్టాలు గురించి ప్రభుత్వాల దృష్టి తీసుకెళ్ళి ఒత్తిడి చేయడానికి అన్ని స్థాయిల్లోని ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీలు, అన్ని పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, హక్కుల సంఘాలు, అన్ని వర్గాల ప్రజలు స్పందించి ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అదే విధంగా రైతులు ఎవరు అధైర్య పడవద్దని, మనో నిబ్బరంగా ఉండి, సంఘటితంగా ఉండి రైతు హక్కుల కోసం ధైర్యంగా పోరాడుదామని, ఎట్టిపరిస్థితుల్లోనూ మామిడి తోటలు నరికివేయవద్దని,మన ప్రాణంగా భావించే మామిడి తోటలు ప్రాణాలతో కాపాడుకొందామని ఆయన విజ్ఞప్తి చేశారు. రైతులు కష్టకాలంలో ఉన్నారని పత్రికలు, పత్రికా అధిపతులు రైతులను భిక్షగాడుగా బావించోద్దని, సమాజానికి ఆహారం సృష్టించి ప్రాణాలతో కాపాడే రక్షకుడుగా చూడాలని, రాజకీయ రణరంగంలో పావుగా వాడుకోవద్దని ఆయన వేడుకొంటున్నట్లు ఆయన తెలిపారు.

# నకిలీ ఉద్యోగాలు, ఫేక్ అపాయింట్మెంట్ లెటర్ల తో ఆన్ లైన్ మోసాలు

ఎటువంటి ఉద్యోగానికైనా డబ్బు అడిగితే అది మోసం
నిరుద్యోగ యువత అప్రమత్తంగా ఉండాలి
జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు.

**రాయచోటి, ప్రజా జ్యోతి జులై 16** ఇటీవల కాలంలో ఆన్‌లైన్ ద్వారా నిరుద్యోగ యువతను లక్ష్యంగా చేసుకుని కొందరు వ్యక్తులు మోసాలకు పాల్పడుతున్నారని, అప్రమత్తంగా ఉండాలని, అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు యువతకు సూచించారు. నకిలీ కంపెనీలు, ఫేక్ నోటిఫికేషన్లు, జాతీయ/అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాల పేరిట మోసగాళ్ళు డబ్బులు వసూలు చేస్తున్నారు. ఎక్కువ మంది యువత అధిక ఆదాయం ఆశతో, విదేశీ అవకాశాల పేరుతో మోసానికి గురవుతున్నారు.మోసగాళ్లు యూపీఎస్సీ, ఎస్ఎస్సి, ఆర్ఆర్బి, ఏపీపీఎస్సీ వంటి సంస్థల పేరు తో, ఇతర ఆకర్షణీయమైన సంస్థల పేరుతో, ఫేక్ అపాయింట్మెంట్ లెటర్లు సృష్టిస్తున్నారు. ఒక్కసారి ఫీజు చెల్లిస్తే ఉద్యోగం ఖాయం అనే నకిలీ వెబ్‌సైట్లు/డొమెయిన్‌లు ఉపయోగించడం (ఉదా: వంటివి). ఐటీ ఇతర దేశాల్లో ఉద్యోగాలు ఉన్నాయని చెబుతారు. ప్రాసెసింగ్ ఫీజు, వీసా ఛార్జీలు పేరిట పెద్ద మొత్తంలో డబ్బు తీసుకుంటారు. ఇంటర్వ్యూ లేకుండా, నేరుగా ఆఫర్ లెటర్ పంపిస్తారు అప్రమత్తంగా ఉండండి.జాబ్ అప్లికేషన్ పేరిట వ్యక్తిగత డేటా తీసుకొని అక్రమంగా ఉపయోగించడం.బ్యాంక్ డీటెయిల్స్, ఓటిపిలు, ఆధార్ కార్డ్, పాన్ కార్డ్ సమాచారం తీసుకుంటారు జాగ్రత్త. ఎస్పీ గారు నిరుద్యోగ యువతకు కొన్ని సూచనలు చేశారు.. ఉద్యోగ నోటిఫికేషన్లను మాత్రమే అధికారిక వెబ్‌సైట్లలో పరిశీలించండి (ఉదా: ఇంటర్వ్యూ లేకుండా నేరుగా ఉద్యోగం ఇస్తామంటే అనుమానం ఉండేమో గ్రహించండి. ఎటువంటి ఉద్యోగానికైనా డబ్బు అడిగితే అది మోసం కావచ్చు. వ్యక్తిగత సమాచారం/బ్యాంక్ డీటెయిల్స్ ను ఎవరికీ పంపించవద్దు. స్నేహితులు, కుటుంబ సభ్యులను కూడా ఇలాంటి మోసాల గురించి చైతన్యం చేసి అవగాహన పరచండి. ఫిర్యాదు ఇలా చేయండి.. ?? సైబర్ హెల్ప్‌లైన్: 1930 ?? సైబర్ క్రైమ్ పోర్టల్: ?అత్యవసర సమాచారం కోసం, మీ సమీప పోలీస్ స్టేషన్ లేదా సైబర్ క్రైమ్ సెల్‌ను సంప్రదించండి.అప్రమత్తతే రక్షణ అని, ఆఫర్ ఎంత ఆకర్షణీయంగా ఉన్నా, నిజమ్కెన ధృవీకరణ లేకుండా ఎటువంటి ఆర్థిక లావాదేవీ చేయకూడదని, కొత్త కొత్త రూపాలలో మోసగాళ్లు వస్తున్నారని నిరుద్యోగ యువత అప్రమత్తంగా ఉండాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్,. గారు పేర్కొన్నారు

## శాంతి భద్రతల పరిరక్షణకు కార్డెన్ సెర్చ్

విస్తృతంగా పలు వీధుల్లో పోలీసుల తనిఖీలు
అసాంఘిక కార్యకలాపాలను అరికట్టే విధంగా చర్యలు సరైన వాహన పత్రాలు లేని వాహనాలు సీజ్ ఎస్. ఐ సీపాన కాంతారావు

**ఆమదాలవలస ,ప్రజా జ్యోతి న్యూస్ :** పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణ కు విస్తృతంగా కార్డెన్ సెర్చ్ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని స్థానిక ఎస్. ఐ సీపాన కాంతారావు అన్నారు. జిల్లా ఎస్.పి ఆదేశాల మేరకు ఆమదాలవలస పట్టణంలో ఐజే నాయుడు కాలనీ లో,ఎనిమిది వీధులలో తన సిబ్బంది తో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి తనిఖీలు చేపట్టారు. అక్రమ నిల్వలు ,అనుమానిత వ్యక్తులు , సరైన పత్రాలు లేని వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్. ఐ మాట్లాడుతూ అక్రమ మద్యం బెల్టు షాపు , గంజాయి విక్రయాలు ,చోరీలు నివారణే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలను నివారించేందుకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ లో ఎటువంటి నిషేధిత వస్తువులు ,గంజాయి , బెల్టు షాపులు,అక్రమ మద్యం ,అనుమానిత వ్యక్తులు ఏది లభ్యం కాలేదన్నారు. తనిఖీలలో భాగంగా సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ - ఒకరి పరిస్థితి విషమం

**రాయచోటి ప్రజా జ్యోతి జూలై 16** రాయచోటి నియోజకవర్గంలోని సుండుపల్లె రహదారిలోని గంగోత్రి వాటర్ ఫ్యాక్టరీ వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొన్నాయి.ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తున్న ఇరువురికి గాయాలు కాగా ఇందులో ఒకరి పరిస్థితి విషమం ఉంది.ప్రమాద సంఘటనలో ఉన్న స్థానికులు హుటా హుటిన క్షతగాత్రులను 108 వాహనం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.సమాచారం అందుకున్న ట్రాఫిక్ సిఐ విశ్వనాథరెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

రోడ్డు ప్రమాదాలు , మాదక ద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం
మాదక ద్రవ్యాలు వాడకం అత్యంత ప్రమాదకరం
ఎస్. ఐ సత్యన్నారాయణ

**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** సంకల్పం కార్యక్రమంలో భాగంగా పొందూరు మండల లోలుగు పాఠశాల ఆవరణంలో సైబర్ నేరాలు , రోడ్డు ప్రమాదాలు , మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై స్థానిక ఎస్. ఐ సత్యన్నారాయణ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వల్ల జీవితం అందకారమవుతుందన్నారు. శారీరకంగా , మానసికంగా అనేక ఇబ్బందులను ఎదుర్కోవలసి ఉంటుందని మాదక ద్రవ్యాలను విక్రయించడం,వినియోగించడం చట్టరీత్యా నేరమని తెలిపారు.మాదక ద్రవ్యాల నివారణే ద్యేయంగా కృషి చేస్తున్నామని తెలిపారు. గంజాయి సరఫరా, వినియోగం ,విక్రయం వంటి వాటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎవరైనా గంజాయి విక్రయించిన , సేవించినా కఠిన చర్యలు తప్పవన్నారు. ఎవరైనా గంజాయి సేవించినా , విక్రయించిన తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.సైబర్ క్రైమ్ బారిన పడకుండా ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. గుర్తు తెలియని నెంబర్లతో ఫోన్ లలో వచ్చే మెసేజ్ లకు స్పందించవద్దని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు. ప్రతీ ఒక్కరూ హెల్మెట్ విధిగా ధరించాలని తెలిపారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గంగనపల్లె ప్రజలకు శాశ్వత త్రాగునీటి బోరు ను ప్రారంభించిన మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి

అప్పకొండయ్యగారిపల్లి గ్రామంలో డోర్ టు డోర్
కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి యువ నాయకుడు నిశ్చల్ నాగిరెడ్డి

**లక్కిరెడ్డిపల్లి ప్రజా జ్యోతి జూలై 16:-** మండలంలోని అప్పకొండయ్య గారిపల్లి గ్రామం, గంగనపల్లి లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలకు తాగునీటి బోర్ ను ప్రారంభించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి కుమారుడు నిశ్చల్ నాగిరెడ్డి .. తర్వాత గ్రామంలో ఇంటింటికి డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు చేస్తున్న అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించారు.. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు గ్రామ ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు

# తిరుచానూరులో గ్రామపంచాయతీ వర్కర్స్ నూతన సమితి ఏర్పాటు

**గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి వారికి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలి- చంద్రశేఖర్ రెడ్డి**

**జూలై 16, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** తిరుచానూరు గ్రామపంచాయతీ మేజర్ పంచాయతీ ఇందులో పారిశుద్ధ్య కార్మికులు 120 మందికిపైగా పనిచేస్తున్నారు. వీరికి కనీస సౌకర్యాలు కూడా అందుబాటులో లేవని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు తిరుచానూరు గ్రామపంచాయతీ వర్కర్స్ జనరల్ బాడీ బుధవారం ఉదయం 10 గంటలకు జరిగింది ఈ జనరల్ బాడీ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి వైఎస్ మనీ తిరుచానూరు సిపిఐ కార్యదర్శి ఎం ఆర్ పల్లి శ్రీనివాసులు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుచానూరు గ్రామపంచాయతీ లో పంచాయతీ కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం లేదని సుప్రీంకోర్టు చెప్పిన విధంగా ఒక కుటుంబం బ్రతికి బట్ట కట్టాలి అంటే కనీసం 26 వేల రూపాయలు ఉండాలి అని చెప్పినా అది అమలు కావడం లేదని తిరుచానూరు పంచాయతీలో పద్మావతి అమ్మవారి దర్శనార్థం ప్రతిరోజు 50 నుంచి 60 వేల మందికి పైగా యాత్రికులు వచ్చి పోతున్నారని వారి వల్ల తిరుచానూరు పంచాయతీని పరిశుభ్రంగా ఉంచడం కోసం ఉదయం 4:30 నుండి సాయంత్రం వరకు పంచాయతీ కార్మికులు పనిచేయవలసి వస్తోందని పంచాయతీ కార్మికులకు ఇండ్ల స్థలాలు లేవని బాడుగ ఇళ్ళలో ఉంటున్నారని అద్దె లు చాలా ఎక్కువగా పెరిగిపోయాయని వీరికి పని ప్రదేశాలలో ప్రమాదం జరిగిన జబ్బులు వచ్చినా దెబ్బలు తగిలిన అనారోగ్యం పాలైన వారి వైద్య ఖర్చులకోసం ఈఎస్ఐ సౌకర్యాలు లేదని ప్రైవేట్ హాస్పిటల్లో మెరుగైన వైద్యం కోసం అయ్యే ఖర్చును పంచాయతీ భరించడం లేదని అందుకోసం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం త్వరలో డి ఎల్ పి ఓ గారిని అలాగే జిల్లా పంచాయతీ




అధికారిని మరియు జిల్లా కలెక్టర్ గారిని కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందిస్తామని మా సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి మా సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులతో పాటు పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు మునికృష్ణయ్య శ్రీనివాసులు ప్రసన్న విజయ్ హరిబాబు భాను ప్రకాష్ గంగయ్య చంద్రకళ మాతమ్మ తదితరులు పాల్గొన్నారు

# భారత గడ్డపై సిపిఐ కి వందేళ్లు- తిరుపతి నగర 14వ మహాసభలను జయప్రదం చేయండి

**చంద్రశేఖర్ రెడ్డి పిలుపు తిరుచానూరులో కరపత్రాల విడుదల విస్తృత ప్రచారం**

**జూలై 16, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** భూమికోసం భుక్తి కోసం పేదల విముక్తి కోసం వందేళ్ళ చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ తిరుపతి నగర 14వ మహాసభలు ఈనెల 18వ తేదీన ఆటోనగర్లో నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభల ను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు తిరుచానూరులో భారత కమ్యూనిస్టు పార్టీ తిరుపతి నగల మహాసభల కరపత్రాలను పార్టీ సభ్యులతో కలిసి విడుదల చేశారు ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ పేదలకు అండగా కార్మికుల హక్కులు కాపాడటంలో పేదలను సమీకరించి సంఘాలు పెట్టి సమస్యలను పరిష్కారంలో వీరోచితమైన పోరాటాలు చేసిందని ఆ రకంగా ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించడంలో పౌర హక్కులు కాపాడటంలో ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా కాలనీలా అభివృద్ధి కోసం కార్మిక హక్కులు కాపాడటం కోసం అనేక పోరాటాలను నిర్వహించింది భారత కమ్యూనిస్టు పార్టీ అని ఆయన అన్నారు అలాగే తిరుపతిలో రౌడీయిజంకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు సాగించింది. అనేక కాలనీలలో అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు అనేక పోరాటాలు సాగించిందని ఇల్లు లేని పేదలకు ఇళ్ల స్థలాలు భూ పోరాటాలు తిరుపతి పరిసర ప్రాంతాల్లో 26 కాలనీల నిర్మాణం చేపట్టిన ఘనత సిపిఐది అని అలాగే పేదలందరినీ సమీకరించి సంఘాలు పెట్టింది ఆటో కార్మికులకు అండగా నిలిచింది టాక్సీ వీధి వర్తక వ్యాపారస్తుల సమస్యలపై పోరాటాలు సాగించింది సిపిఐ అని అలాంటి సిపిఐ నగర 14వ మహాసభలు ఈనెల 18వ తేదీ శుక్రవారం ఆటోనగర్ లో నిర్వహించడం జరుగుతుందని ఈ ఆటో నగర్ లో జరిగే నగర మహాసభలకు సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ నారాయణ గారు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రామకృష్ణ గారు కార్యదర్శి వర్గ సభ్యులు కాంగ్రెస్ రెడ్డి గారు జిల్లా నాయకులు ఈ యొక్క మహాసభల్లో పాల్గొంటున్నారు ఈ మహాసభల లో గడిచిన మూడు సంవత్సరాల కాలంలో తిరుపతి పరిసర ప్రాంతాలలో చేసినటువంటి పోరాటాలు సమీక్షించుకొని రానున్న కాలంలో చేపట్టాల్సిన పోరాటాలు



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై సాగించాల్సిన సమరాలకు యావత్తు ప్రజానీకాన్ని సన్నద్ధం చేసేందుకోసం తిరుపతి నగర అభివృద్ధి కోసం పలు తీర్మానాలను ఈ మహాసభల్లో చర్చించడం తీర్మానించడం జరుగుతుందని యావత్తు ప్రజానికం పెద్ద ఎత్తున పాల్గొని భారత కమ్యూనిస్టు పార్టీ 14వ మహాసభల జయప్రదానికి కృషి చేయాలి అని వారు కోరారు అలాగే ఈ కార్యక్రమంలో తిరుచానూరు పార్టీ కార్యదర్శి ఎం ఆర్ పల్లి శ్రీనివాసులు కనకరాజు పర్వీన్ నగేష్ వెంకటేష్ దామినేడు శ్రీనివాసులు దుర్గారావు మీరా సాహెబ్ వెంకటరత్నమ్మ శ్రీనివాసులు విష్ణు ప్రియ తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ కార్మికుల సమస్యలు విస్మరించిన కూటమి ప్రభుత్వం

**స్థానిక సమస్యలు పరిష్కరించడంలో మున్సిపల్ అధికారుల వైఫల్యం**

**బద్వేల్ జూలై 16 (ప్రజా జ్యోతి న్యూస్)** బుధవారం నాడు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపల్ ఉద్యోగ- కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె లో భాగంగా బద్వేల్ మున్సిపల్ వర్కర్స్ఏ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, యూనియన్ జిల్లా అధ్యక్షులు కె. నాగేంద్రబాబు లు సంయుక్తంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తయినప్పటికీ ఇంజనీరింగ్ కార్మికులకు నైపుణ్యం గల వేతనాలు చెల్లించలేదని, మున్సిపల్ కార్మికులకు గత రాష్ట్రవ్యాప్త సమ్మె సందర్భంగా ప్రభుత్వం అంగీకరించిన ఒప్పందాలకు జీవోలు జారీ చేయకపోవడం, కార్మికులకు వెన్నుదన్నుగా ఉన్న ఆప్కాస్ సంస్థను సైతం రద్దు చేసి ప్రైవేట్ ఏజెన్సీలను ప్రోత్సహించాలనుకోవడం,60 సంవత్సరాలు నిండిన కార్మికులను బలవంతంగా పదవీ విరమణ చేయించడం కూటమి ప్రభుత్వనికి మంచిది కాదని, ఈ చర్యలన్నీ కార్మిక వర్గాన్ని విస్మరించడమేనని విమర్శించారు.స్థానిక మున్సిపాలిటీలో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఉద్యోగ -ఉపాధి అవకాశాలు మరియు ఎక్స్గ్రేషియాలు, మట్టి ఖర్చుల డబ్బులు కూడా చెల్లించకపోవడం చాలా బాధాకరమని, గత సమ్మె కాలపు వేతనం మంజూరు చేయలేదని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సైతం అమలు చేయలేదని పారిశుద్ధ్య కార్మికులకు ఇవ్వవలసిన రక్షణ పరికరాలను సైతం ఇచ్చేందుకు అనుమతులు లేవని చెప్పడం హాస్యాస్పదమని, మరమ్మతులకు గురైన చెత్త తరలించు వాహనాలను మరమ్మత్తులు చేయించడంలో వంతులు వేసుకోవడం అధికారులకు తగదని ఇప్పటికైనా బడుగు బలహీన వర్గాల కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు మున్సిపల్ అధికారులు కృషి చేయాలని




లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు గంగనపల్లె నాగార్జున, సగిలి సీనియర్ కార్మికుడు జాజం వెంకటరమణ, యూనియన్ పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షులు దియ్యాలహరి, ప్రధాన కార్యదర్శి దియ్యాల నాగేంద్రబాబు,ఉపాధ్యక్షులు దియ్యాల దేవమ్మ కమిటీ సభ్యులు ఇండ్ల చంద్రశేఖర్ కార్మికులు బేరి నాగరాజు, కలివెల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు





**సిరిపురం తేజేశ్వరరావు.....**

**పాతపట్నం జూలై 16 ప్రజా జ్యోతి న్యూస్..** పాతపట్నం నియోజకవర్గం ఎల్.ఎన్.పేట మండలం, శ్యామలాపురం గ్రామంలో, ఇప్పిలి జగదీశ్వరరావు ఇటీవలే పాము కాటుతో మృతి చెందారు.ఆ కుటుంబాన్ని పరామర్శించిన శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు.ఆ కుటుంబం తో తనకున్న సంబంధాన్ని గుర్తుకుచేసుకుని కుటుంబాన్ని ఓదార్చారు..తరువాత హిరమండలం మండలం, చొర్లంగి గ్రామంలో లో ఒక కుటుంబాన్ని పరామర్శించించారు, ఆ తరువాత రుగడ గ్రామంలో ఒక కుటుంబాన్ని పరామర్శించారు.ఆయనతో పాటు బీజేపీ నాయకులు మహంతి రవి, వాన వెంకటరమణ , సోమేశ్ భూపతి, పడాల షణ్ముఖరావు ,దారపు గోవిందా, హేమసుందర్ జాన్, సంతోష్ పాల్గున్నారు..

# పరశురాముడు గారి ఆకస్మిక మరణం బాధాకరం

**మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్**

**గుంతకల్లు జూలై 16 (ప్రజా జ్యోతి):** మంగళవారం తలారి పరుశురాముడు ఆకస్మికంగా మరణించడం బాధాకరమని ప్రార్థిస్తున్నానని గుంతకల్లు మాజీ శాసనసభ్యులు,తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. జితేంద్ర గౌడ్ తెలియజేశారు. బుధవారం తలారి పరుశురాముడు నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పుష్పాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నేత టీ.సుంకప్ప, పార్లమెంట్ తెలుగు మహిళా కార్యదర్శి బండి లక్ష్మీదేవి మరియు కురువ శివప్ప,వార్డు తెదేపా నేతలు తదితరులు పాల్గొన్నారు.



## తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డిని కలిసిన ఇండియన్ చెస్ గ్రాండ్ మాస్టర్ అభిజిత్ కుంతే...



**జూలై 16 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్, చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాలర్స్ దివాకర్ రెడ్డి ని 4 వ ఇండియన్ చెస్ గ్రాండ్ మాస్టర్, ధ్యాన్ చంద్ అవార్డు గ్రహీత అభిజిత్ కుంతే మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ ను అభినందించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో చెస్ అభివృద్ధికి డాలర్స్ దివాకర్ రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు.. దివాకర్ రెడ్డి సహాయ సహకారాలతో జిల్లా నుంచి జాతీయ అంతర్జాతీయ చెస్ మాస్టర్లు ఎదిగారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు చెస్ పై శిక్షణ ఇచ్చేందుకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సుముఖంగా ఉన్నారని తెలియజేశారు. ఆంధ్ర చెస్ అసోసియేషన్ సహకారంతో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో త్వరలో విద్యార్థులకు చెస్ పై శిక్షణ అందించన్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర చెస్ అసోసియేషన్ నుంచి కెవివి శర్మ పాల్గొన్నారు.

## తుడా చైర్మన్ తో సమావేశమైన ఏఈకాం నిపుణులు

**సెట్టిపల్లి భూ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడానికి ప్రణాళికలు**



**జూలై 16, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** సెట్టిపల్లి భూ అభివృద్ధి ప్రాజెక్టు పురోగతి, వ్యూహాత్మక దిశను చర్చించడానికి ఏఈకాం నుండి మాస్టర్ప్లానింగ్ బృందం, సీనియర్ ప్లానింగ్ నిపుణుడు చందన్ సిన్హా నాయకత్వంలో, తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (తుడా) చైర్మన్ సి. దివాకర్ రెడ్డితో సమావేశమయ్యారు. తుడా ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో, కీలకమైన ప్రణాళికా విధానాలు, మౌలిక సదుపాయాల ఏకీకరణ మరియు వాటాదారుల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయడంపై దృష్టి సారించారు. చర్చ సందర్భంగా, ప్రాజెక్టును తదుపరి దశలోకి తరలించడానికి, జోనింగ్ వ్యూహాలు మరియు యుటిలిటీ లేఅవుట్ సమన్వయంతో సహా అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు. చైర్మన్ దివాకర్ రెడ్డి ఏఈకాం యొక్క సాంకేతిక అంతర్దృష్టులను అభినందించారు మరియు తిరుపతి దీర్ఘకాలిక పట్టణ దృష్టితో అభివృద్ధిని అనుసంధానించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.

## అద్భుతమైన బుధవారం వారపు ఆహార పంపిణీ కార్యక్రమం



**గుంతకల్లు జూలై 16 (ప్రజా జ్యోతి):** అద్భుతమైన బుధవారం వారానికి ఒకసారి ఆహార పంపిణీ కార్యక్రమంలో భాగంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు సుధీర్ కార్వా, కార్యదర్శులు రవికుమార్ సంతక కార్యక్రమంలో భాగంగా బుధవారం సుమారుగా 50 మందికి అల్పాహారం పంపిణీ చేయడం జరిగింది.సుధీర్ కార్వా మాట్లాడుతూ ఈ కార్యక్రమం తనకు చాలా తృప్తిని ఇస్తుందని, దీనిని సంతక కార్యక్రమంగా నిర్వహిస్తున్నామని ,ప్రతి బుధవారం అద్భుత బుధవారం గా వండర్ఫుల్ వెడ్నెస్డే వీక్లీ ఫుడ్ డొనేషన్ గా ప్రకటిస్తున్నాము అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షులు సుధీర్ కార్వా కార్యదర్శులు రవికుమార్ మరియు రొటేరియన్లు పాల్గొని విజయవంతం చేసినారు.

## టిపిఆర్ ట్రస్ట్ తలారి పరశురాముడు అకాల మరణం బాధాకరం



**గుంతకల్లు జులై 16 (ప్రజా జ్యోతి):**టిపిఆర్ చారిటబుల్ ట్రస్ట్ మరియు కసాపురం శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి టెంపుల్ ఆలయ వ్యవస్థాపకుడు అయిన తలారి పరశురాముడు అకాల మరణం చాలా బాధాకరమని ఆయన మరణం విషయాన్ని తెలుసుకొని రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు మరియు కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ మరియు గుంతకల్లు ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి మరియు గుంతకల్లు మండల కన్వీనర్ బండారు రామన్న చౌదరి ముఖ్యమైన నాయకులు పార్టీ కార్యకర్తలు వార్డు ఇన్చార్జులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పరశురాముడు పార్థివ దేహానికి నివాళులర్పించి, ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించి, వారి కుటుంబానికి పరామర్శించి ప్రగడ సానుభూతి తెలియజేశారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడిగా తిరుపతి కి చెందిన డాక్టర్ భాస్కరరావు...



**జూలై 16 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** తిరుపతికి చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు డాక్టర్ భాస్కరరావు ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డును అందుకున్నారు.. ఈనెల 14న ఢిల్లీలో జరిగిన సెల్యా ఖాన్ జాతీయ సమావేశంలో కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి ప్రతాప్ రావు జావేద్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డును భాస్కరరావు అందుకున్నారు.. డాక్టర్ భాస్కరరావు గత 15 సంవత్సరాలుగా ఆర్మ మొలలు, ఫిస్టులాలు క్షేమసూత్ర విధానం ద్వారా దాదాపు 35 వేలకు పైగా శాస్త్ర చికిత్సలను చేశారు. అంతేకాకుండా వీరు ఆంగ్లంలో రాసిన ఆయుర్వేదం పై ఐదు పుస్తకాలు ప్రజా బహుల్యం పొందాయి. వెయ్యికి పైగా జాతీయ అంతర్జాతీయ ఆయుర్వేద సమ్మేళనాలలో పాల్గొని ఆయుర్వేదం పై ప్రసంగించి పరిశోధన పత్రాలను సమర్పించారు. ఆయన ప్రతిబిను గుర్తించిన కేంద్ర ఆయుష్ శాఖ ఆయనకు ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డును ప్రధానం చేసింది.

# జాతీయ ఎస్సీ కమిషన్ మెంబెర్ కి వినతిపత్రం అందించిన పి.వి. రావు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పండు అశోక్ కుమార్,

రాష్ట్ర అధ్యక్షులు గుమ్మాపు సూర్య వరప్రసాదరావు.

**పాలకొల్లు జులై 16 ప్రజాజ్యోతి ప్రతినిధి :** మంగళవారం జాతీయ ఎస్సి కమిషన్ మెంబర్, ఎస్సి కమిటీ డైరెక్టర్ గెడ్డం సునీల్ కుమార్ ని కలెక్టరేట్ వద్ద పి వి రావు మాలమహానాడు జాతీయ అధ్యక్షులు,పండు అశోక్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు గుమ్మాపు సూర్యవరప్రసాద్ రావు ఆధ్వర్యంలో ఆయన్ని కలిసి రాష్ట్రంలో ప్రస్తుతం దళితులపై జరుగుతున్న అన్యాయలు గురించి వివరించి వినతిపత్రం అందించారు. అత్తిలి నియోజకవర్గం,అరవల్లి గ్రామంలో మాదిగలు ,ప్రతాప్ ఆధ్వర్యంలో పథకం ప్రకారం మాలాలపై దాడిచేసి అతికిరాతకంగా కత్తులతో దాడిచేసి దారుణంగా గాయపరిస్తే పోలీస్ వారు కొంతమందిని తప్పించి తుతుమంత్రాంగం కేసు కట్టి ముద్దాయిలకు కొమ్ముకాస్తున్నరని ఆరోపించారు.అలాగే మరొక సంఘటన,గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గంలో మరియు కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గం జక్కుల నెక్కాలా లో దళితులపై జరిగిన దాడులపై పూర్తి విచారణ చేపట్టి దోషులపై కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. గతంలో దళితులపై ఎవరైనా ఆధిపత్య కులాలవారు దాడులు చేస్తుంటే ఎస్సి ఎస్టి యాక్ట్ ప్రకారం ఎస్సి కేసు కట్టి ముద్దాయిలను వెంటనే రిమాండ్ కి పపించేవారు,కానీ ఇప్పుడు అలా కాకుండా పోలీస్ వారు 41 నోటిస్ ఇచ్చి వెంటనే స్టేషన్ బెయిల్ మంజూరు చేస్తున్న కారణంగా ఆధిపత్య కులాలవారు దళితులపై దాడులు మరింత సునయసంగా దాడులు చేసి తప్పించు కుంటున్నారు కాబట్టి 41 నోటిస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి దళితులపై దాడి చేసిన, దళితులను అవమానపరచిన వారిపై ఎస్సి ఎస్టి యాక్ట్ ప్రకారం కేసు కట్టి రిమాండ్ కు తరలించాలని కోరారు, ,ఎస్సి ఎస్టి కేసుల్లో ఎవరైనా రాజి చేసుకొని డబ్బులు తీసుకుంటే, ఆటివారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్సి వర్గీకరణ విష్యంలో క్రిమిలేయర్ విధానాన్ని అమలు చేయాలని దళిత క్రైస్తవులను ఎస్సి జాబితాలో చేర్చి దళిత క్రైస్తవులకు ఎస్సి హోదా కల్పించాలని 2011 పెరిగిన జనాభా ప్రకారం 15% శాతంగా వున్న రిజర్వేషన్ శాతాన్ని 26% శాతానికి పెంచి అన్ని ప్రయివేట్ సెక్టర్ లలో రిజర్వేషన్ ను అమలు చేయాలని ,ప్రస్తుతం దళితులపై దాడులు చేస్తుంటే అధికారులు ఆధిపత్య కులాలవారికి కొమ్ము కాస్తూ కేసులను నీరుగారుస్తున్నారు అట్టి అధికారులపై ప్రత్యేకంగా పూర్తి స్థాయిలో విచారణ జరిపించి వారిపై కఠినమైన చర్యలు



చేపట్టాలి. అని జాతీయ ఎస్సి కమిషన్ మెంబర్ కి వినతిపత్రం అందించమని అన్నారు.అయన సానుకూలంగా స్పందించటం తగిన విధంగా న్యాయం చేస్తా నని హామీ ఇచ్చారని తెలిపారు ఈ కార్యక్రమంలో కోనసీమ జిల్లా మరియు పశ్చిమ గోదావరి జిల్లా నాయకులు జల్లి శ్రీను, పొన్నమండ బాలకృష్ణ,గోడి పెద్దిరాజు, ఇంజెటి కుమార్ స్వామి, బుంగా సతీష్, కోరం ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల ఎస్ఐ సంపూర్ణ రావు కుటుంబానికి 42 లక్షల రూపాయల భీమా చెక్కు అందజేత

జిల్లా ఎస్పీ తుషార్ దూడి సానుభూతి పరామర్శ

**బాపట్ల జూలై 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** అంకితభావంతో విధులు నిర్వహించిన ఎఎస్ఐ సంపూర్ణ రావు అకాల మరణం పోలీస్ శాఖకు తీరనిలోటని, వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఐపీఎస్ తెలిపారు. ఈపురుపాలెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన సంపూర్ణ రావు భార్య మార్తమ్మకు 42 లక్షల రూపాయలు యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ చెక్కును బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఆయన కుటుంబాన్ని పరామర్శించిన ఎస్పీ, పిల్లల చదువులపై ఆసక్తి చూపారు. కారుణ్య నియామక ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇతర బెనిఫిట్లు త్వరగా అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.సంపూర్ణ రావు 1991లో కానిస్టేబుల్గా చేరి ఎఎస్ఐ హోదాలో సేవలందించారు. పోలీస్ సిబ్బంది హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ట్రాఫిక్ నియమాలు పాటించాలని ఎస్పీ సూచించారు.భీమా సొమ్ము గవినివారిపాలెంలోని యూనియన్ బ్యాంక్ పోలీస్ శాలరీ ప్యాకేజ్ అకౌంట్ ద్వారా మంజూరైంది. ఈ ప్రక్రియను ఏఆర్



డీఎస్పీ విజయసారది పర్యవేక్షించగా, వేల్ఫేర్ ఆర్ఐ మౌలుద్దీన్ సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో మృతుని సోదరుడు ప్రసాద్ రావుతోపాటు, ఎం.టి ఆర్ఐ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యవర్తిత్వం తో కేసులకు త్వరితగతిన పరిష్కారం



జూలై 1 నుండి సెప్టెంబర్ 30 వరకు కార్యక్రమం
ప్రతీ ఒక్కరూ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి
జూనియర్ సివిల్ జడ్జి బి జ్యోత్స్న





**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** మధ్యవర్తిత్వం ద్వారా త్వరితగతిన కేసులు పరిష్కారం అవుతాయని ప్రతీ ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పొందూరు జూనియర్ సివిల్ జడ్జి బి జ్యోత్స్న అన్నారు. ఈ మేరకు పొందూరు మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ జంక్షన్ వద్ద నుండి ర్యాలీ నిర్వహించి మధ్యవర్తిత్వం పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు వేగవంతమైన న్యాయం అందించేందుకు భారత అత్యున్నత న్యాయస్థానం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. కోర్టులో పెండింగ్ లో ఉన్న సివిల్ ,చెక్ బౌన్స్ ,కుటుంబ వివాదాలు ,పరిష్కరించ దగ్గ క్రిమినల్ కేసులను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవచ్చునన్నారు. దీర్ఘకాలంగా పరిష్కారం కాకుండా ఉన్న కేసుల పరిష్కారంలో మధ్యవర్తిత్వం ద్వారా తక్కువ సమయంలో పరిష్కారం అవుతాయని తెలిపారు.దీనికి ఎటువంటి పెట్టుబడి అవసరం లేకుండా ,వాణిజ్య సంబంధాలు ,వ్యక్తిగత సంబంధాలకు ఎటువంటి విఘాతం కలగదన్నారు.ఇరుపక్షాల సమ్మతి తప్పనిసరి అని , నిష్పక్ష పాత మధ్యవర్తి సాయంతో చర్చలు జరుపుకుని కోర్టు వెలుపల పరిష్కారం చేసుకోవచ్చు నన్నారు. జూలై 1 నుండి సెప్టెంబర్ 30 వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్. ఐ సత్యన్నారాయణ , మధ్యవర్తిత్వ న్యాయవాదులు వై.వి బ్రహ్మం , కె అశోక్ కుమార్,బి రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆదేశాల మేరకు తక్షణమే





గడప గడపకు ప్రజల సమస్యలు తెలుసుకున్న వైఎస్ఆర్సిపి యువ నాయకులు గజేందర్ రెడ్డిలి

**లక్కిరెడ్డిపల్లి జులై 16(ప్రజా జ్యోతి)** లక్కిరెడ్డి పల్లె మండలంలో దీన్నేపాడు గ్రామంలో హరిజనవాడ మాలపల్లి బెస్తపల్లెలో గడప గడపకు ప్రజల సమస్యలు తెలుసుకున్న వైఎస్ఆర్సిపి యువ నాయకులు గజేందర్ రెడ్డికి తెలియజేయగా పల్లెల్లో సమస్యలు స్కూల్ దగ్గర చిన్నపిల్లలకు నీరు తాగడానికి 2000 లీటర్ల డ్రమ్మును ప్రజలు అడగగా స్పందించి వెంటనే తెప్పిస్తానని హామీ ఇచ్చారు. త్రాగునీరు రోడ్లు మరమ్మతులు వీధిలైట్లు డ్రైనేజీ కాలువలు రోడ్డు విరువైపులా కంపచెట్లు తొలగించడం తెలియజేయగా గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయండి ప్రభుత్వ ఉన్న లేకున్నా ప్రజలకు 24 గంటల్లో అందుబాటులో ఉంటాను సొంత నిధులతో వేపిస్తానని హామీ ఇచ్చారు. సందర్భంగా మాట్లాడుతూ గజేంద్ర రెడ్డి నిత్యం ప్రజలతో ఉంటూ ప్రజల సమస్యలు తెలిసిన ప్రజా నాయకుడు ఈ కార్యక్రమంలో చుక్క రాంబాబు కమ్మటి ఆంజనేయులు పెద్ద పిరయ్య మద్దిరేవుల ఆంజనేయులు రమేష్ బాబు రతీపు దర్బారు రవీంద్ర కార్తీక్ చుక్క నాగరాజా లక్ష్మయ్య కృష్ణయ్య మోహన్ బాబు రామచంద్ర మదన్మోహన్ మల్లికార్జున చిన్నరెడ్డయ్య రెడ్డి చరణ్ వీరబల్లి ఆంజనేయులు నాగులయ్య మద్దిరాల ఓబులేసు చిన్న పీరయ్య సుభాన్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## ఏబీవీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించిన జిల్లా కన్వీనర్ శివరాజ్



**గుంతకల్లు జూలై 16 (ప్రజా జ్యోతి):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) గుంతకల్లు శాఖ ఆధ్వర్యంలో పలు పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం అనంతపురం జిల్లా కన్వీనర్ శివరాజ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర ఉపాధ్యక్షులు వసీంఖాన్, కార్యకర్తలు ఇమ్రాన్,సాయి, తరుణ్ పాల్గొనడం జరిగింది.

## పోలవరం నియోజకవర్గ బూత్ లెవెల్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం...





**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూలై 16** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు పోలవరం మండలం మండల తాసిల్దార్ కార్యాలయంలో బుధవారం డిప్యూటీ తహసీల్దార్ కంభంపాటి. శ్రీనివాసరావు, మరియు ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ ఎన్. జయశ్రీ , ఆధ్వర్యంలో ఉదయం 10:00 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు టి నరసాపురం జూనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ మాస్టర్ ట్రైని గా మండలంలోని బిఎల్వో లకు ట్రైనింగ్ క్లాస్ జరిగిందని అన్నారు. బూత్ లెవిల్ అధికారుల ట్రైనింగ్ లో కొత్త ఓటర్ల నియామకం లో తీసుకోవలసిన జాగ్రత్తలు ,కొత్త సూచనలు ,మెరుగైన నమోదు విషయాలు అలానే ఫామ్ 7 కి తీసుకోవాల్సిన జాగ్రత్తలు ,కొత్త సూచనలు , అలానే ఫామ్ 8 కి తీసుకోవాల్సిన జాగ్రత్తలు ,కొత్త సూచనలు , ఎస్ ఎస్ ఆర్ -2025-26 రివిజన్ లో జరగబోవు ఇంటి ,ఇంటి సర్వే లో ఎలా చెయ్యాలి యప్ ల పురోగతి తదితర అన్నీ విషయలపై సాయంత్రం 5:00 గంటల వరకు బి ఎల్ ఓ ట్రైనింగ్ క్లాస్ జరిగినది ట్రైనింగ్ అనంతరం ఆన్లైన్లో ఎక్సామ్ నిర్వ హించిన అనంతరం బి ఎల్ ఓ ట్రైనింగ్ సర్టిఫికేట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్లు, సిబ్బంది, బి ఎల్ వో లు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు స్మారక ట్రస్ట్ కు భూమి కేటాయించడం పై సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన డాక్టర్ పత్తి హిమబిందు,ఆర్యవైశ్యలు



**గుంతకల్లు జులై 16 (ప్రజా జ్యోతి):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందుగా ఆర్య వైశ్యుల కు ఇచ్చిన ఎన్నో హామీలు నెరవేర్చుతూ ఉన్నారు.అందులో భాగంగా మంగళవారం రాజధాని అమరావతి పరిథి లోని శాఖమూరు పార్క్ లో 6.80 ఎకరాల భూమి అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు స్మారక ట్రస్ట్ కు కేటాయించి,సదరు అధికారి క పత్రాలను ట్రస్ట్ అధ్యక్షులు మరియు రాష్ట్ర ఆర్య వైశ్య వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ కి మునిసిపల్ శాఖ మంత్రి నారాయణ అందచేయడం రాష్ట్ర ఆర్య వైశ్యులలో ఎంతో సంతోషం నింపిందని,ఈ చర్యతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోసారి ఆర్య వైశ్య పక్షపాతి అని నిరూపిం చుకున్నారని,ముఖ్యమంత్రికి, మంత్రులు నారా లోకేష్, నారాయణకు ఆర్య వైశ్యుల తరపున కృతజ్ఞాతభివంద నలు తెలియజేస్తున్నామని, టీడీపీ డాక్టర్స్ సెల్ అనంతపురం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు, గుంతకల్లు ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు గోపా జగదీష్,కార్యదర్శి కందూరి కృపాకర్, కోశాధికారి మేడం వెంకటేష్ మరియు గుంతకల్లు ఆర్యవైశ్యులు తెలిపారు.

## కుప్పడం పట్టు చీరలకు జాతీయ అవార్డు చేనేతకు అంకితం చేసిన కలెక్టర్ వెంకట మురళి



**బాపట్ల జూలై 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఒక జిల్లా ఒక ఉత్పత్తి కార్యక్రమంలో భాగంగా కుప్పడం పట్టు చీరలకు కేంద్ర ప్రభుత్వం అందించిన జాతీయ అవార్డును చేనేత కార్మికులకు అంకితం చేస్తున్నానని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ప్రకటించారు. ఢిల్లీలో అవార్డు అందుకుని బాపట్లకు వచ్చిన కలెక్టర్‌ను బుధవారం జిల్లా అధికారులు సన్మానించారు.చేనేత కార్మికుల శ్రమకు గౌరవంగా ఈ అవార్డు నిలిచిందని తెలిపారు. కుప్పడం చీరలకు దేశవ్యాప్తంగా గుర్తింపు పెరుగుతోందని, ఆన్‌లైన్ మార్కెట్లలో విక్రయాల కోసం అనుసంధానం చేయాల్సిన అవసరముందని సూచించారు. బాపట్ల, చీరాల, వాడరేవు, సూర్యలంక ప్రాంతాల్లో ప్రదర్శన, అమ్మకాల కేంద్రాలు ఏర్పాటు చేసి వ్యాపారాన్ని ప్రోత్సహించాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు, సిపిఓ షాలెం రాజు, డిపిఓ ప్రభాకర్ రావు, డ్వామా పీడీ విజయలక్ష్మి, రేపల్లె, బాపట్ల ఆర్డీవోలు గ్లోరియా, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జూలై 21 నుంచి బంగారు కుటుంబాల సర్వే మార్గదర్శకుల చర్యలపై కలెక్టర్ స్పష్టం

**బాపట్ల జూలై 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లాలోని అత్యంత వెనుకబడిన బంగారు కుటుంబాల అవసరాలను గుర్తించేందుకు ఈ నెల 21వ తేదీ నుంచి నీడ్ బేస్డ్ ప్రాథమిక సర్వే నిర్వహించనున్నట్లు కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో పీ4 విధానం అమలు తీరుపై జిల్లా, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ చర్చించారు. సర్వేలో పాల్గొనబోయే సిబ్బందికి ఈ నెల 14 నుంచి 17 వరకూ శిక్షణలు నిర్వహిస్తున్నామని, ఆ వెంటనే సర్వే ప్రారంభమవుతుందని తెలిపారు . ఆగస్టు 7-10 మధ్య అదనపు కుటుంబాలను చేర్చే అవకాశం కల్పిస్తామన్నారు. బంగారు కుటుంబాల ఆర్థిక, సామాజిక ఎదుగుదల కోసం మార్గదర్శకులు ప్రభావవంతంగా పనిచేయాలని ఆదేశించారు . 523 అంశాల ఆధారంగా అర్హతలు నిర్ణయిస్తామని, నిర్లక్ష్యంగా పనిచేసే మార్గదర్శకులపై చర్యలు తప్పవని చెప్పారు. రాష్ట్ర కమిటీ సభ్యుడు సంతోష్ మాట్లాడుతూ, దత్తత ప్రక్రియలో మార్గదర్శకులు పూర్తి సమాచారం సమయానికి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఉద్యోగ అవకాశాలు, కెరీర్ గైడెన్స్, వనరుల వినియోగం వంటి అంశాల్లో బంగారు కుటుంబాలకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఓ షాలెం రాజు, డీఆర్‌డీ శ్రీనివాసరావు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.






## చిలకలగేడ్డ పంచాయితీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుగాపైడిరాజు.



**అనంతగిరి మండలం జూలై 16.ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం చిలకలగేడ్డగ్రామపంచాయతీ కేంద్రంలో బుధవారం నాడు తెలుగుదేశం పార్టీ మండలఅబ్జర్వర్ దప్పాడి వెంకటరమణ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కమిటీ ఎన్నికలు నిర్వహించగా పంచాయితీ అధ్యక్షుడిగా పంచలజన్నిపైడిరాజు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఉపాధ్యక్షుడిగా నేగిల సన్యాసిరావు. ప్రధాన కార్యదర్శి రేఖ వెంకటరత్నం. కార్య నిర్వహణ కార్యదర్శి సింబోయిన వెంకటరమణ. కోశాధికారి పుల్లబోయిన రాము. సభ్యులు గుమ్మడి ఈశ్వరరావు. పైకరి గౌరీ.శోభరవికుమార్లను సభ్యులుగా నియమించడంజరిగింది ఈ సందర్భంగా ఎన్నికైన అధ్యక్షుడు పైడిరాజు.సభ్యులు మాట్లాడుతూ పంచాయతీలో పార్టీ అభివృద్ధికి సభ్యులతో కలిసి కృషి చేయడం జరుగుతుందని పార్టీనిర్ణయాలకు కట్టుబడి పని చేస్తామని అన్నారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు సుబ్బారావు. బుజ్జి బాబు. ఆనంద్. బాబి. లక్ష్మణ్. నరేంద్ర. గంగన్న. భీమన్న.శంకర్రావు చంటి. జమరాజు.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసిన - బద్వేలు ఆర్యవైశ్యులు

అమరజీవి కాంస్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన పలువురు ఆర్యవైశ్య నాయకులు

**బద్వేల్ జూలై 16 (ప్రజా జ్యోతి న్యూస్)** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్ సహకారంతో అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ కు స్థలం కేటాయించడం పట్ల బద్వేల్ పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆర్యవైశ్య వర్తక సంగం అధ్యక్షులు కే,వి సుబ్బారావు, సీనియర్ న్యాయవాది పి,వి,ఎన్ ప్రసాద్ తో పాటు పలువురు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్ గారు ఆర్యవైశ్యులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు అమరావతిలో పొట్టి శ్రీరాములు స్మృతి వనముకు 6, ఎకరాల 80 సెంట్లు స్థలం కేటాయించి అందుకు సంబంధించిన డాక్యుమెంట్లను కూడా ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డుందే రాకేష్ కు అందజేయడం సంతోషకరమన్నారు, స్మృతి వనం పెట్టే ప్రాంతం ఒక పర్యాటక ప్రాంతంగా బాసుల్లడానికి కూడా ప్రభుత్వం చేసిన ఇంతటి మహాత్కారాన్ని స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు, అలాగే పొట్టి శ్రీరాములు ట్రస్ట్ కు స్థలం కేటాయించి 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని స్మృతి వనం ఏర్పాటు చేయడం పట్ల ఆర్యవైశ్యులు అందరు కూడా కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటారని పలువురు సంతోషం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మరియు కూటమి నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపెంట సురేష్ బాబు, తులసి వెంకట శివ నారాయణ, వడ్లపూడి నాగభూషణం, సెక్రటరీ కొలిశెట్టి నాగరాజ, మునగా చలమయ్య, దర్శి వెంకటేశ్వర్లు, ఇమ్మడిశెట్టి చంద్రశేఖర్, సగల సురేష్ బాబు, వైభవ్ ప్రసాద్, జొన్నలగడ్డ సుధాకర్ (వస్త్రం) సముద్రాల పుల్లయ్య, మెంటా వెంకట నాగేంద్ర, శ్రీకాకుళం వెంకటసుబ్బయ్య, మదళ్లపల్లె శేఖర్, ప్రభాకర్ చిన్ని సురేష్ బాబు పత్తి రాజా గారి శ్రీనివాసులు దస్తవేముల నాగ మహేష్ గురుమూర్తి తో పాటు పలువురు పాల్గొన్నారు.





## శరవేగంగా సాగుతున్న పెండింగ్ లో ఉన్న గృహ నిర్మాణాలు



**తాళ్లపూడి,జూలై16, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలంలో నిరు పేదలకు పి ఎం ఎ వై యు1.0 పథకంలో భాగంగా ఇంటి స్థలాలనుప్రభుత్వంఅందజేసింది. అసంపూర్ణంగా మిగిలిన గృహ నిర్మాణాలు వారం పది రోజులు వ్యవధిలో పునః ప్రారంభించాలని లేనియెడల అటువంటి లబ్ధిదారులకు గృహ ఆవశ్యకత లేనట్లుగా గుర్తించి ఇంటి పట్టాను రద్దు చేసి ప్రభుత్వం మంజూరు చేసిన డబ్బుకు అసలు మరియు వడ్డీ వసూలు చేస్తారని వివిధ పత్రికలలో వచ్చిన సందర్భంలో సగం సగం నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులు పూర్తి నిర్మాణానికి పనులువేగవంతం చేశారు. తాళ్లపూడి మండలం అన్నదేవరపేట పంచాయితీ సూరయ్యపేట కాలనీలో గత మూడురోజులనుండిలబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు పునః ప్రారంభించారు. ఎట్టకేలకు ప్రభుత్వ ఆదేశాలకుఅధికారుల కృషి ఫలించిందని చెప్పుకోవచ్చు. అలాగే మిగిలిన లబ్ధిదారులు కూడా ఇల్లు పూర్తి చేసుకోవాలని గృహ నిర్మాణ శాఖఅధికారులుతెలియజేస్తున్నారు

# పొగాకు రైతులకు కూటమి ప్రభుత్వం అండ అద్దంకిలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

**బాపట్ల జూలై 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పొగాకు రైతులకు మద్దతుగా అద్దంకి నియోజకవర్గంలోని సంతమాగులూరులో నూతన నల్లబర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు బుధవారం ప్రారంభించారు. ఇదే తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం నేరుగా పొగాకు కొనుగోళ్లను చేపట్టిందని, ఇందుకోసం.270 కోట్ల రూపాయలు కేటాయించిందని తెలిపారు.మామిడి, కోకో రైతులకూ తగిన నష్టపరిహారాన్ని అందించినట్టు మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. రాష్ట్రంలోని రైతులకు మద్దతుగా వ్యవసాయ నీటి ప్రాజెక్టులపై.3 కోట్ల రూపాయలు వెచ్చించి మైనర్ కాలువలకు మరమ్మతులు చేపట్టామన్నారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో పింఛన్లు.4000 రూపాయలకు పెంపు, ఉచిత గ్యాస్, మహిళలకు ఆగస్టు 15 నుంచి ఉచిత బస్ సౌకర్యం, తల్లికి వందనం పథకం వంటి సంక్షేమ కార్యక్రమాలు చేర్చారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ జగన్ హయాంలో తనపై కక్ష సాధింపు జరిగిందని, మద్యం కుంభకోణంలో వేల కోట్ల దోపిడీ జరిగిందని ఆరోపించారు. అధిక దిగుబడి పంటలకు మద్దతుగా తక్షణ చర్యలు తీసుకున్నామని తెలిపారు. గోడౌన్లు, మిర్చి మార్కెట్ యార్డులకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ సభ్యులు, అధికారులు, కూటమి నేతలు పాల్గొన్నారు.





## కొత్తూరు చెరువు నుండి ఆయకట్టు పొలాలకు నీరు విడుదల

నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్,



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూలై 16** పోలవరం మండలం కొత్తూరు చెరువు నుండి ఆయకట్టు పొలాలకు బుధవారం కొత్తూరు చెరువు నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి నునకాని రాంబాబుతో కలిసి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా కొత్తూరు చెరువు నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్ మాట్లాడుతూ ప్రతికూల వాతావరణంలో వర్షాలు కురవక కొత్తూరు చెరువులో నీటిమట్టం స్వల్పంగా ఉండడంతో ప్రాజెక్టు కుడి కాలువ ద్వారా కొత్తూరు చెరువుకు నీరును తరలించి మూడు తూముల ద్వారా చెరువు ఆయకట్టు పొలాల వరి ఆకుమడులకు నీరు విడుదల చేయడం జరిగిందన్నారు.

# చిన్న పరిశ్రమలు స్థాపనకై వెలుగు కార్యాలయంలో అవగాహన సదస్సు

**తాళ్లపూడి, జూలై 16, ప్రజాజ్యోతి న్యూస్** తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆదేశాల ప్రకారం మేరకు తాళ్లపూడి మండలం తాళ్లపూడి లో గల వెలుగు కార్యాలయంలో శుక్రవారం18 జులై న వెలుగుకార్యాలయంలోమధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాల వరకుఈసదస్సునిర్వహించడం జరుగుతుందని ఏపీఎం. ఎన్. మంగాయమ్మ తెలిపారు. ఈసందర్భంగాఆమెమాట్లాడుతూ సీసీల ల ద్వారా ప్రతి వివోఏ తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. ప్రతి వివోఏ తమ పరిధిలో గల సంఘాల నుండి ఇద్దరు చిన్న పరిశ్రమ స్థాపించాలని ఆసక్తి ఉన్న మహిళలను ఎంపిక చేసి తీసుకురావాలని అన్నారు. ఏదేనా వస్తువు, ఉత్పత్తి తయారుచేసే వ్యాపారం ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఒకవేళ ఎలాంటి వ్యాపారం చేసుకోవాలనే అవగాహనా లేకపోయినా, వ్యాపారం చేయాలనే ఆసక్తి కలవారిని కూడా గుర్తించి తీసుకురావాలన్నారు. అలాగే సభ్యుల ఇంటిలో గల పిల్లలు / భర్త వ్యాపారాలు స్థాపించాలని అనుకుంటే ఆ కుటుంబం లో గలపురుషులతోసంప్రదించాలన్నారు. ఆహార పరిశ్రమ అయితే ఉన్న వ్యాపారం అభివృద్ధి చేసుకోవడానికి మెషినరీ కొనుగోలుకు ఋణం అవసరం ఐతే అలాంటివారిని కూడా ఎంపిక ఈ సదస్సుకు తీసుకురావాలనిపిలుపునిచ్చారు. వ్యాపారానికి తగ్గట్టుగా యూనిట్ ఖచ్చితంగా పెట్టుకోవాలి. అభ్యర్థులు బ్యాంకులలో డిఫాల్టర్ అయి ఉండకూడదన్నారు. అనుభవం, నైపుణ్యం మరియు ఆసక్తి ఉన్నవారిని మాత్రమే మొదటి దశలో గుర్తించాలని అలాంటి వారి ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజు ఫోటో మరియు పాన్ కార్డు తీసుకొని రావాలి. ప్రాజెక్ట్ డైరెక్టర్, అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్, డీపీఎం బ్యాంకు లింకేజీ, డీపీఎం. మరియు జిల్లా పరిశ్రమల కేంద్రం ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, లీడ్ బ్యాంకు మేనేజర్లు కోయిర్ బోర్డు అధికారులు మరియు మండలంలో గల వివిధ బ్యాంకుమేనేజర్లుహాజరవుతారని ఏపిఎం తెలిపారు



## ఈనెల 28 కి వాయిదా పడ్డ పురుషోత్తపట్నం ఫెర్రీ రేవు పాట.

పోలవరం ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస బాబు



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూలై 16** 17.07.2025 వ తేదీన గురువారం ఉదయం 11.00 గంటలకు జరగవలసిన పోలవరం - పురుపోత్తపట్నం రేవు నిర్వహణ గురించి, జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి, జిల్లా ప్రజా పరిషత్, ఏలూరు వారి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని పోలవరం ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస బాబు తెలియజేశారు. అనంతరం అధికారులు నుండి ఉత్తర్వులు రావలసిన ఉన్నందున సదరు వేలం పాటను జిల్లా అధికారుల ఆదేశాల ప్రకారం వాయిదా సదరు రేవు పాట నిర్వహణ వేలము పాట సంబందించిన 4 గురు పాట దారులు మరియు పెర్రి జాయింట్ కమిటి సభ్యులు 28.07.2025 వ తేదిన సోమవారం ఉదయం 11.00 గంటలకు మండల పరిషత్ కార్యాలయనకు హజరు కావలసినదిగా కోరడమైనది.

# ప్రజలను మోసం చేయడమే చంద్రబాబు అజండా :

చింతాడ రవికుమార్

బూర్జ జూలై 16( ప్రజా జ్యోతి) కొల్లివలస గ్రామంలో లో వైఎస్ఆర్సీపీ కార్యకర్తల సమావేశం ప్రజలను మోసం చేయడమే చంద్రబాబు నాయుడు అజెండా అని వైఎస్ఆర్సీపీ ఆమదాలవలస నియోజకవర్గం ఇంచార్జ్ చింతాడ రవికుమార్ అన్నారు. కొల్లివలస గ్రామంలో లో మండల పార్టీ అధ్యక్షుడు ఖండాపు గోవిందరావు అధ్యక్షతన ... బాబు షూరిటీ మోసం గ్యారంటీ ...రీ కాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం నిర్వహించారు...ఈ కార్యక్రమం లో వైఎస్ఆర్సీపీ ఆమదాలవలస నియోజకవర్గ ఇంచార్జ్ చింతాడ రవికుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేసిన సూపర్ సిక్స్ మోసాలపై ప్రజలను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. సూపర్ సిక్స్ పథకాల కోసం ఎవరైనా అడిగితే బెదిరిస్తూ అక్రమంగా కేసులు పెడుతున్నారు. గ్రామ కమిటీ నియమకాలు చేయాలని, గ్రామస్థాయిలో ఇంచార్జ్ ఆధ్వర్యంలో గ్రామస్థాయి నాయకులు బాబు షూరిటీ....మోసం గ్యారంటీ, కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు, చిరు ఉద్యోగులను తీసివేయడం, కక్షపూరితంగా వ్యవహరించడం ఈ కూటమి ప్రభుత్వానికి మంచిది కాదని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బెజ్జవరపు రామారావు , గుమ్మడి రాంబాబు, బొడ్డేపల్లి నాగరాజు, రిటైర్డ్ డిప్యూటీ డిఇఓ ఇసాయి వెంకట్రావు, జీడి వేణు, సర్పంచులు, ఎంపీటీసీలు ,కార్యకర్తలు పాల్గొన్నారు




# బూర్జ మండలానికి ఓనిగడ్డ ఒక జీవనాడి

**మాజీ ఎమ్మెల్సీ పీరికట్ల విశ్వ ప్రసాద్**
**ఆంధ్రప్రదేశ్ మార్క్ ఫెడ్ డైరెక్టర్ .... రామకృష్ణ నాయుడు**

**బూర్జ జూలై 16( ప్రజా జ్యోతి)** మండలంలోని ఓనిగడ్డ ఆనకట్ట నుండి నీటిని బుధవారం మాజీ ఎమ్మెల్సీ పీరికట్ల విశ్వ ప్రసాద్ ఆంధ్రప్రదేశ్ మార్క్ ఫెడ్ డైరెక్టర్ రామకృష్ణ నాయుడు కలసి నీటిని దిగువకు విడుదల చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ నాయుడు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ కాలంలో కాలువల్లో పూడికతీయకుండా ఉండడంవల్ల నారుమడికి కూడా బిందులతో మోసే ఘటనలు చూసాం. రైతులకు సకాలంలో నీరు అందించేవారు కాదు. అందువలన వైసీపీ ప్రభుత్వంలో రైతులు వ్యవసాయానికి నీరు అందక తీవ్ర ఇబ్బందులు పడే వారిని గుర్తు చేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పూడికలు తీయడం కోసం 22 లక్షలు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ద్వారా మంజూరు చేసామని, సకాలంలో రైతులకు నీరు అందించి రైతు శ్రేయసుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, ఓనిగడ్డ ద్వారా సుమారు 7000 ఎకరాలకు సాగు నీరు అందించినట్లు ఆయన తెలిపారు. ఓనిగడ్డ మండలానికి ఒక జీవనాడి అని ఆయన అన్నారు. మండలానికి ఇంతటి సహకారం అందించిన శాసనసభ్యులు మరియు పియుసి చైర్మన్ కూనరవికుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓనిగడ్డ చైర్మన్ కడగల కృష్ణ, ఏఈ ధాల య్య, ఐ.జి కుమార్, పి.ఎ.సి.ఎస్ అధ్యక్షులు బగాది శ్రీరామ్మూర్తి, పిఎసిఎస్ సభ్యులు దేవాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.






# కూటమి హయంలో అభివృద్ధి పథంలో గ్రామాలు

**జల జీవన్ మిషన్ తో ఇంటింటికీ త్రాగునీరు**
**గత ప్రభుత్వం లో జల జీవన్**
**మోషన్ పూర్తిస్థాయిలో దుర్వినియోగం**
**సీఎం చంద్రబాబు ను మర్యాదపూర్వకంగా**
**కలిసిన ఉమ్మడి జిల్లా సర్పంచుల సంఘం**
**అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు**

**రణస్థలం , జ్యోతి న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలోనే గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు,రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు అన్నారు. బుధవారం నాడు డిల్లీ లో ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు ఆయనను ఆప్యాయంగా పలకరించారు. పలు సమస్యల పై చంద్రబాబు నాయుడికి వినతి పత్రం అందజేశారు. అనంతరం భానోజీ నాయుడు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా భాద్యతలు చేపట్టాక రాష్ట్రం సర్వతోముఖ అభివృద్ధి చెందుతుందన్నారు. సంక్షేమం , అభివృద్ధి ని సమపాళ్ళలో అందజేస్తూ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తున్నారన్నారు. విజన్ ఉన్న నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి అయితే ఎలా ఉంటుందో ఆంధ్ర రాష్ట్రాన్ని చూస్తే అర్ధమవుతుంది అని తెలిపారు. గత ప్రభుత్వంలో కేంద్ర ప్రభుత్వ చేపట్టిన జల జీవన్ మిషన్ నిధులను వైసిపి పూర్తిస్థాయిలో దుర్వినియోగం చేసిందన్నారు. నేడు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ త్రాగునీరు అందుతుందన్నారు. ప్రతీ గ్రామానికి త్రాగునీరు అందడం తో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. వీటితో పాటు పంచాయతీలకు విడుదల చేయాల్సిన నిధులను తక్షణమే విడుదల చేయాలన్నారు. సర్పంచుల గౌరవ వేతనాలను పెంచాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలో కూటమి ప్రభుత్వ గెలుపే లక్ష్యంగా కృషి చేస్తామని పేర్కొన్నారు.



# దాతలచే విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ.

దాతల సహకారం అభినందనీయం.

**కలసపాడు ప్రజా జ్యోతి (జూలై 16)** ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు సైకిళ్లు అందజేసిన దాతలు దేవసాని మోహన్ రెడ్డి,బొంతా రమణయ్యలు అభినందనీయులని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి ,ప్రధానోపాధ్యాయుడు ఎన్.ప్రసాదరెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం తెల్లపాడులోని జిల్లాపరిషత్ హైస్కూల్ నందు గ్రామ యువకులు మోహన్ రెడ్డి,రమణయ్యల దాతృత్వంతో జరిగిన సైకిళ్లు మరియు ఆట వస్తువుల పంపిణీ కార్యక్రమంలో రమణారెడ్డి,ప్రసాదరెడ్డిలు మాట్లాడుతూ ఈ మధ్య ప్రభుత్వం చేపట్టిన పాఠశాలల పునర్విభజన ప్రక్రియలో భాగంగా హైస్కూల్ గా అప్ గ్రేడ్ చెందిన తెల్లపాడు పాఠశాలను అభివృద్ధి చేయాలనే ఒక సదుద్దేశ్యంతో దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, కొంత దూరంలో ఉన్న కొండపేట గ్రామ విద్యార్థుల సౌకర్యార్థం 25 వేల విలువైన మూడు సైకిళ్లు మరియు ఆట వస్తువులు అందజేయడం అభినందనీయమన్నారు. గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, యువత బడిని గుడిగా భావించి అభివృద్ధికి సహకరించాలన్నారు. తరగతి గదుల కొరత ఉన్నందున ప్రత్యామ్నాయ ఏర్పాటుకు సహకరించాలని కోరారు. ఈ సంధర్భంగా దాతలు మోహన్ రెడ్డి,రమణయ్యలు మాట్లాడుతూ భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి,విద్యార్థులకు మరింత సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బొంతా సుబ్బయ్య,మాజీ సర్పంచ్ ఈశ్వరరెడ్డి,గూడపురెడ్డి రామ్మోహన్ రెడ్డి,శిరిగిరి నడిపి వెంకటయ్య,సుంకె శ్రీనివాసులు, గుర్రాల రామిరెడ్డి,గ్రామానికి చెందిన యువకులు శ్రీనివాసరెడ్డి, రమణారెడ్డి ,శివ,హరి, మహేష్ తదితరులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ని కలిసిన తెదేపా సీనియర్ నాయకులు పెరుమాళ్ళ జీవానంద రెడ్డి

**గుంతకల్లు జూలై 16 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వ్యాలీ గ్రీన్ గార్మెంట్ అధినేత,పి జె ఆర్ సోషల్ సర్వీసెస్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు పెరుమాళ్ళ జీవానంద రెడ్డి బుధవారం అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ని ఆయన చాంబర్లో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం పెరుమాళ్ళ జీవానంద రెడ్డి మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం మహిళలకు చేయూతనందిం చే విధంగా పామిడి మండలం గజరాంపల్లి గ్రామం నందు వ్యాలీ గ్రీన్ గార్మెంట్ ఇండస్ట్రీ ఏర్పాటు చేశామన్నారు. 1000 మంది వరకు వ్యాలీ గ్రీన్ గార్మెంట్ ఇండస్ట్రీలో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయ న్నారు.గజరాంపల్లి చుట్టు పక్కల గ్రామాలలలో నుంచి ఎక్కువగా వస్తున్నారన్నారు. 4000 మంది మహిళలకు వ్యాలీ గ్రీన్ గార్మెంట్ పరిశ్రమ లో ట్రైనింగ్ ఇచ్చామన్నారు. నిరుద్యోగం ని ప్రారదోలాలని ఈ ఇండస్ట్రీ పెట్టామన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ కియో పరిశ్రమ తర్వాత ఉమ్మడి అనంతపురం జిల్లాలో చిన్న పల్లెలో ఈ పరిశ్రమ ఏర్పాటు చేయడం చాలా సంతోషకరం గా ఉందన్నారు.పెరుమాళ్ళ జీవానంద రెడ్డిని అభినందిం చారు.



## 18 న విద్యుత్ సరఫరాకు అంతరాయం

**వినియోగదారులు సహకరించాలి**

**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** లైన్ కు అడ్డు గా ఉన్న చెట్లు కొమ్మలు తొలగి చుటకు, ఇతర మరమత్తులు చేయుటకు లోలుగు సబ్ స్టేషన్ పరిది లో ఈ నెల 18 న విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యోగేశ్వర రావు , ఏ.ఈ సుధీర్ పత్రికా ప్రకటన లో తెలిపారు. ఈ మేరకు సబ్ స్టేషన్ పరిధిలో గల నందివాడ ఫీడర్ లో గల బురిడి కంచరాం, నందివాడ , నర్సాపుర అగ్రహారం, భగవాన్ దాసపేట , కేశవదాస పురం.తదితర గ్రామాలకు శుక్రవారం నాడు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నాము 2 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునన్నారు. ఆయా గ్రామాల ప్రజలు ఈ విషయాన్ని గమనించి తమకు సహకరించాలని కోరారు.



## కలసపాడు మండలంలో చిత్తా, రాజమోహన్ రెడ్డి కళ్యాణమండపం నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం.

**కలసపాడు ప్రజా జ్యోతి ( జులై 16)** కలసపాడు మండలంలోని చిత్త రాజమోహన్ రెడ్డి కళ్యాణ మండపము నందు జులై 17 అనగా గురువారం మండల వైయస్సార్సీపి విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నామని, వైయస్సార్సీపి మండల నాయకులు గురువి రెడ్డి మరియు కన్వీనర్, సగిలి. సుదర్శన్ అన్నారు. ఈ కార్యక్రమంలో బాబు షూరిటీ, లేదు గ్యారెంటీ అనే అంశములపై చర్చ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధా, రాష్ట్ర విద్యార్థి విభాగపు కార్యదర్శి డి. ఆదిత్య రెడ్డి పాల్గొంటారు. కనుక మండలంలోని ఎంపీటీసీలు వైయస్సార్ సర్పంచులు, పార్టీ కార్యకర్తలు, వైయస్సార్ అభిమానులు అందరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు



## మాజీ సీ.ఎం. జగన్మోహన్ రెడ్డిని కలిసిన కాకర్ల చెన్నారెడ్డి.

**కలసపాడు ప్రజా జ్యోతి (జూలై 16)** కలసపాడు మండలం లోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కాకర్ల చెన్నారెడ్డి బుధవారం మాజీ ముఖ్యమంత్రి, వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డిని తాడేపల్లి లోని క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కాకర్ల చెన్నారెడ్డి పూర్వ ఆంధ్ర ప్రదేశ్ సమాచార కమిషనర్ గా ఉన్నారని ప్రస్తుతం హైకోర్టు న్యాయవాదిగా పనిచేస్తున్నారు.



## తెల్లపాడు గ్రామ పంచాయితీలో 104 కుటుంబాలను దత్తత తీసుకున్న కలెక్టర్ చెరుకూరి శ్రీధర్.

**కలసపాడు ప్రజా జ్యోతి (జులై 16)** కలసపాడు మండలంలోని తెల్లపాడు గ్రామపంచాయతీలో దారిద్ర రేఖకు దిగువనున్న సుమారు 104 కుటుంబాలను కలెక్టర్ చెరుకూరు శ్రీధర్ దత్తత తీసుకుంటున్నట్లు ఎంపీడీవో, మహబూబ్ బీ తెలిపారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్ట్నర్ షిప్ లో( పి4) భాగంగా ఆమె మాట్లాడుతూ, తంబళ్లపల్లి 1,చెన్నుపల్లి, 20,తెల్లపాడు గ్రామాలలో 104 ఇలా సుమారు 125 కుటుంబాలను దత్తత తీసుకున్నట్టు చెప్పారు. దారిద్రరేఖకు దిగువనున్న ఈ కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం 18 అంశాలను పరిగణలోకి తీసుకొని జాబితాను తయారు చేయడం జరిగిందని అన్నారు. ఈ దత్తత కుటుంబాలలో ముఖ్యంగా మౌలిక సదుపాయాలు, విద్య, వైద్య, ఆర్థిక, వ్యవసాయ, స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని అన్ని విధాలుగా ఆ కుటుంబాలకు చేయూతని కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.



## ఎర్రచందనం కాపాడుకుందాం.అడవి తల్లిని రక్షిద్దాం .

**కలసపాడు ప్రజా జ్యోతి( జూలై 16 )** మండలంలోని జ్యోతి, తడుకు వాగు బీట్లలో ఉన్న ఎర్రచందనాన్ని కాపాడేందుకు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు మరియు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు కళాజాతను రామాపురం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీ.ఐ, మాట్లాడుతూ మండలంలో ఎక్కువగా ఉన్న ఎర్రచందనాన్ని మరియు అడవి తల్లిని రక్షించి, ప్రకృతి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని ఆయన అన్నారు. ప్రజల అవగాహన కోసం పోలీస్ కళాజాత బృందాన్ని రామాపురంలో ఏర్పాటు చేశామన్నారు. ఈ కళాజాత బృందంలో కడప నరసరాజు బృందం పాటలు నాటకాల ద్వారా ప్రజలను చైతన్యం చేశారు. అంతేకాకుండా, రోడ్డు ప్రమాదాల గురించి సైబర్ నేరాల గురించి అవగాహన కార్యక్రమాన్ని సి.ఐ. శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలసపాడు పోలీస్ స్టేషన్ ఎస్సై ఎల్ తిమోతి మరియు సిబ్బంది ఎగువ రామాపురం ప్రజలు పాల్గొన్నారు.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com